వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 17, మార్చి 2024 16 పేజీలు

## కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం..

16లో...




- గత ప్రభుత్వంలో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
- -కాంగ్రెస్‌పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుంది
- -పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- -ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశాం
- -రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్,ప్రభాతవార్త

## బీఆర్ఎస్‌కు అరూరి రాజీనామా

### నేడు బీజేపీలో చేరిక.. !



**వరంగల్, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ రాజీనామా చేశారు. అందరు ఊహించినట్లే అతను బీజేపీలో చేరునున్నట్లు సమా చారం. ఈ క్రమంలో ఆయన శనివారం రాజీనామా లేఖను విడుదల జేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు లేఖ విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో అవకాశాలు కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్

2లో..

# కోడ్ కూసింది



- మోగిన పార్లమెంట్ ఎన్నికల నగారా
- నాలుగో దఫాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు
- ఏప్రిల్ 18న నామినేషన్ల ప్రారంభం
- మే 13న తెలంగాణలో పోలింగ్
- జూన్ 4న ఎన్నికల కౌంటింగ్
- జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం

వివరాలు 2లో..

**వరంగల్, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేసింది. పోలింగ్ వివరాలను భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ శనివారం వెల్లడించారు. మొత్తం ఏడు విడుతలుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాలుగో దఫాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలోని 17, ఆంధ్రప్రదేశలోని 25 లోక్‌సభ స్థానాలతో పాటు 176 అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించున్నారు. 26వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 29 వరకు ఉపసంహరణ ఉంటుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడిస్తారు.


**జిల్లా అధికార యంత్రాంగం రడీ..**

వరంగల్(ఎస్సీ), మహబూ బాబాద్(ఎస్టీ) పార్లమెంట్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం

**పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించారు. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు పరిశీలించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితా ఈనెల 8న విడుదల చేశారు.






## ఎండిపోతున్న... పంటపొలాలు




2లో..

**చిన్నగూడూరు, ప్రభాతవార్త**

మండలకేంద్రానికి ఆనుకొని ఉన్న ఆకేరువాగులో నీరు లేక ఎండిపోవడంతో రైతన్నల పంట పొలాలు బీటలు వారు తున్నాయి. ఆకేరువాగును నమ్ముకొని రైతన్నలు కొన్ని వందల



## పకడ్బందీగా 'పది' పరీక్షలు



2లో..

- 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా 9,455 మంది పదో తరగతి విద్యార్థులు
- 'వార్త'తో వరంగల్ డీఈవో వాసంతి

**వరంగల్, ప్రభాతవార్త :**

పదో తరగతి పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేస్తోంది. వరంగల్ జిల్లాలో మొత్తం 9,455 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఎస్ఎస్‌సీ బోర్డుకు రుసుం చెల్లించారు. ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేప థ్యంలో వరంగల్ డీఈవో వాసంతి 'వార్త'తో మాట్లాడారు. పకడ్బందీగా వార్షిక పరీక్షలు నిర్వ హించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివరాలు ఆమె మాటల్లో..

**ప్రత్యేక తరగతులు..**

జిల్లాలో 449 పాఠశాలలు ఉన్నాయి. పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు అన్ని విధాలుగా సిద్ధ చేశాం. నిర్ణీత కాల వ్యవధిలో పాఠ్యప్రణాళిక పూర్తయింది.

2 పేజీలో

2లో..

## కవిత అరెస్టుపై భగ్గుమన్న.. బీఆర్ఎస్ శ్రేణులు

16 పేజీలో

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- నల్ల జెండాలతో ర్యాలీలు
- ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు



**వరంగల్, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై నిరసనగా శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఉమ్మడి జిల్లాలోని జిల్లా కేంద్రాలతో పాటు. అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కుడలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,మాజీ

## ములుగు నియోజక వర్గాన్ని.. అభివృద్ధి చేస్తా..

- రూ.182 కోట్లతో ములుగులో అభివృద్ధి పనులు
- తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



16 పేజీలో

**ములుగు, ప్రభాతవార్త :**

ములుగు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభి వృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ

# పకడ్బందీగా 'పది' పరీక్షలు

మొదటి పేజీ తరువాయి :

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం. అలాగే ఉదయం 8.30 నుంచి వరకు 9.30 అలాగే సాయంత్రం కూడా పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేశాం. వరంగల్ జిల్లాలో మొత్తం 9,455 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 4,831 మంది బాలురు, 4,624 మంది బాలికలు ఉన్నారు.

**పరీక్ష కేంద్రాలు, అధికారులు..**

జిల్లా వ్యాప్తంగా 449 పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. అలాగే జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటలకు పరీక్షలు జరుగుతాయి. వీటి పర్యవేక్షణకు 54 మంది సూపరింటెండెంట్లు, 55 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 600 మంది ఇన్విజిలేటర్లను నియమించాం. వీరితో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం నియమించాం

**వసతుల కల్పనపై దృష్టి**

జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. దాదాపుగా ఎంపిక చేసిన అన్ని కేంద్రాలలో తాగునీరు. మరుగు దొడ్లు, మూత్రశాలలతో పాటు అన్ని వసతులు న్నాయి. అన్ని వస తకులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాం. అన్ని కేంద్రాలలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బంది కూడా అందు బాటులో ఉంటుంది.



**నిమిషం నిబంధన సడలింపు..**

ఒక్క నిమిషం నిబంధన ప్రభుత్వం సడలింపు చేసింది. అయినా విద్యార్థులు ముందు గానే పరీక్ష కేంద్రాలకు చేరు కోవాలి. ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

**మెరుగైన ఫలితాలు ..**

గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది. గత ఏడాది 89.61 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఈ ఏడాది మంచి ఫలితాల కోసం విద్యా సంత్సరం ప్రారంభం నుంచి కసరుత్తు చేశాం. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాం. మెరుగైన ఫలితాలు నమోదవుతాయని ఆశిస్తున్నాం.

# కోడ్ కూసింది

మొదటి పేజీ తరువాయి :

సమాయత్తమవుతోంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీ అంశాన్ని స్వయంగా పరిశీలిస్తూ పారదర్శక ఎన్నికలకు పదను పెడుతున్నారు. ఇప్పటికే ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ పూర్తయ్యాయి. అలాగే పోలింగ్ కేంద్రాలో వసతుల కల్పన, స్ట్రాంగ్‌రూంల వద్ద కట్టుదిట్టమైన చర్యలను పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించేందుకు నమూనా పోలింగ్ చేపట్టారు. ఇక మూడేళ్లు పూర్తి చేసుకున్న అధికారులతో పాటు గత ఎన్నికల్లో భాగస్వాములైన అధికారులను బదిలీ చేశారు. అలాగే వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ నియెజకవర్గ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు(ఆర్ఓ)గా ఆయా జిల్లాల కలెక్టర్లు వ్యవహరిస్తారు. వరంగల్‌కు ప్రావీణ్య, మహబూబాబాద్‌కు అద్వైత్‌కుమార్ సింగ్ ఆర్‌వోగా వ్యవహరిస్తారు.

**ఉద్యోగుల వివరాలు నమోదు..**

ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఆయా శాఖల నుంచి ఉద్యోగుల వివరాలు సేకరించారు. ఉద్యోగి పేరు, హోదా,శాఖ, వారి సొంత నియోజకవర్గం, తదితరల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిస్తారు. అలాగే విధులు నిర్వర్తించే సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు.

**పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించారు. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు పరిశీలించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితా ఈనెల 8న విడుదల చేశారు. వరంగల్ లోక్‌సభ స్థానం పరిధిలోని 1,893, మహబూబాబాద్ పరిధిలోని 1,783 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇటీవల ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం వరంగల్ పార్లమెంట్ పరిధిలో18,16,609 మంది ఓటర్లు, మహబూబాబాద్ పరిధిలో 15,26,137 మంది ఓటర్లు ఉన్నారు.

**లోక్‌సభ స్థానం : వరంగల్(ఎస్సీ)**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | పురుషులు | మహిళలు | ఇతరులు |
|---|---|---|---|---|
| స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ) | 290 | 124669 | 127948 | 1 |
| పాలకుర్తి | 294 | 126261 | 128533 | 13 |
| పరకాల | 239 | 108159 | 114105 | 2 |
| వరంగల్ పశ్చిమ | 245 | 138673 | 143111 | 14 |
| వరంగల్ తూర్పు | 230 | 124733 | 131435 | 339 |
| వర్ధన్నపేట(ఎస్సీ) | 278 | 133541 | 138520 | 17 |
| భూపాలపల్లి | 317 | 136640 | 139889 | 6 |

**లోక్‌సభ స్థానం : మహబూబాబాద్(ఎస్టీ)**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | పురుషులు | మహిళలు | ఇతరులు |
|---|---|---|---|---|
| డోర్నకల్ | 256 | 109140 | 113244 | 7 |
| మహబూబాబాద్ | 283 | 126417 | 131382 | 46 |
| నర్సంపేట | 283 | 114971 | 131382 | 9 |
| ములుగు(ఎస్టీ) | 303 | 113262 | 118594 | 27 |
| పినపాక(ఎస్టీ) | 241 | 99525 | 103189 | 5 |
| ఇల్లెందు(ఎస్టీ) | 241 | 109699 | 114704 | 4 |
| భద్రాచలం(ఎస్టీ) | 176 | 72702 | 79179 | 7 |

# ఆస్తుల రక్షణకే ఆరూరి బీజేపీ వైపు..

## -ఈ హైడ్రామా ఎందుకు? -ఎలా వచ్చినా ఓడిస్తాం!

హస్తన్ పర్తి ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమం అంటే తెలియదు, తెలంగాణ చరిత్ర అంతకంటే తెలియదు, ప్రజాసేవ అంటే పైసలతో చేసే సేవ అని తెలిసిన వ్యక్తి, అయినప్పటికీ నా తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వర్ధన్నపేట ప్రజలు అక్కున చేర్చుకొని, అఖండ మెజారిటీతో అందలమెక్కిస్తే, 10 సంవత్సరాలు రాజ భోగాలు అనుభవించిన వ్యక్తి, పదవిపోవడంతో వర్ధన్నపేట ప్రజల ఆత్మ అభిమానాన్ని, అవమానిస్తూ, పదవి తప్ప ప్రజలు అవసరం లేదు అనే విధంగా వ్యవహరిస్తూ రాజకీయ జీవితాన్ని పరిచయం చేసిన పార్టీని పక్కన తన్నుతూ కాషాయం పార్టీ తీర్థం పుచ్చుకోవడంపై హేయమని హసన్ పర్తి మంల ప్రజలతోపాటు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ ఉన్న అధికారమే పరమావదిగా భావించి అర్రులు చాస్తున్న ఆరూరిని మండల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. దేశంలో బీజేపీ పార్టీ మాత్రమే విలువలతో కూడిన సిద్ధాంతాలను పాటిస్తున్న పార్టీ అని చెప్పుకునే కాషాయం నాయకులు ఆరూరి చేరికను ఎలా స్వాగతిస్తారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. గెలుపే ముఖ్యంగా భావించి కాసులు ఉన్న నాయకులను బ్రతిమిలాడి పార్టీలో చేర్చుకోవడం ఏ నైతికతో కాషాయం నాయకులు చెప్పాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా పోగు చేసుకున్న సంపాదనను కాపాడుకొనుటకే ఆరూరి భాజాపాలో చేరుతున్నట్లు వారు బహిర్గతంగానే విమర్శలు చేస్తున్నారు. మోడీ హవాలో ఎలాగైనా గెలవచ్చనే ఉద్దేశంతో భాజాపా నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలని భావిస్తున్న ఆరూరిని అడ్డుకొని చిత్తుచిత్తుగా ఓడిస్తామని మండల ప్రజలు వాగ్దానం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా కబ్జాలు చేసిన ఆరూరి ఏ పార్టీ నుంచి వచ్చిన ప్రజాక్షేత్రంలో ఓడిపోక తప్పదని, అక్రమంగా సంపాదించిన ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం వెలికి తీసి పేద ప్రజలకు పంచాలని బీఆర్ఎస్ మండల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం విశేషం. ఆరూరిని నమ్ముకొని తమ స్థిరాస్తులను అమ్ముకొని పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా కనిపిస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టించి పనులు చేయించిన ఆరూరి బిల్లులను క్లియర్ చేయకుండా ఎంతోమంది సర్పంచుల, ఎంపీటీసీ, జడ్పిటీసీల ఏడుపు తగులుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు మారడం రాజకీయ నాయకులకు సహజమే అయినప్పటికీ ఆరూరి మాత్రం ఇంత హైడ్రామా క్రియేటివ్ చేసి చేరడం వెనక మతల బెంటో వర్ధన్నపేట ప్రజలకు పూర్తిగా తెలుసు అని, తాను అక్రమంగా సంపాదించిన వేలకోట్ల ఆస్తులను రక్షించుకోవడమేనని, చిన్న పిల్లాడిని అడిగిన చెబుతాడని, గ్రహించకపోవడం ఆరూరి అతి తెలివికి నిదర్శనంగా నిలుస్తుందని, ఆయన ద్వారా నష్టపోయిన ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసి, తన రాజకీయ చతురతను చాటిన, డబ్బులు వెదజల్లిన హసన్ పర్తి మండల ప్రజలు ఆరూరిని మరోసారి గోరంగా ఓడించుటకు సిద్ధంగా ఉన్నారని మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.



# ఎండిపోతున్న పంటపొలాలు

మొదటి పేజీ తరువాయి :

ఎకరాల్లో పంటపొలాలు వేసు కోగా తీరా వాగు నీరులేక ఎండిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. వాగు ప్రవహిస్తే చుట్టుప్రక్కల ఉన్న బావులకు జల అంది పంటపొలాలకు పుష్పలంగా నీరు అందేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు తక్షణమే స్పందించి రైతుల ఆవేదనను అర్థంచేసుకొని వారి పంటపొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు. జెసిబిల సహా యంతో నీటి చెలిమలు ఏర్పాటు చేసినా నీరు సరిగా అందడం లేదని రైతులు అంటు న్నారు. అయితే గత ప్రభుత్వం ఈ సీజన్‌లో ఆకేరువాగుకు నీరు అందించడంతో పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేదని ఈ సారి ప్రభుత్వం ఆకేరువాగుకు నీరందించాలని ప్రభుత్వాన్ని వేడు కుంటు న్నారు. రైతన్నలు పంటపొలాలకు పెట్టిన పెట్టుబడి అయినా వస్తదో రాదో అని చింతిస్తున్నారు.

# బీఆర్ఎస్‌కు అరూరి రాజీనామా

మొదటి పేజీ తరువాయి :

ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఆయన ఆదివారం బీజేపీలో చేరనున్నట్లు సమచారం. వరంగల్ పార్లమెంట్ నుంచి ఆయనను బరిలో నిలిపేందుకు బీజేపీ సిద్ధంగా ఉండడంతో ఆయన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

# భవన నిర్మాణంకు శంకుస్థాపన

ఆత్మకూరు, మర్చి

ప్రభాతవార్త



పెంచికలపేట గ్రామంలో నూతన సహకార సంఘ భవన నిర్మాణంకు శనివారం జిల్లా సహకార సంఘం అధికారులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిలా సహకర సంఘం అధికారి నాగేశ్వ రావు పాల్గొన్నారు భవనం నిర్మాణంతో రైతులకు మరింత మైరుగైన సేవలు అందిచేందుకు అవకాశం వుంటుందని రైతులకు విత్తలు,ఎరువుల పంపణి ఉపయోగకరంగా వుంటుందని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కంది శ్రీనివాస్, అధికారులు విజయ భాస్కర్, నీరుకుళ్ల గ్రామ మాజీ సర్పంచ్ అర్షం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కనిపించని స్పెషల్ ఆఫీసర్లు

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు..

నడికూడ,ప్రభాతవార్త:



ఈ ఎండాకాలంలో గ్రామాల్లో తాగు నీటి కొరత లేకుండా ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సహకారంతో నడకూడ మండలంలోని గ్రామాల్లో సుమారు 48 లక్షల రూపాయలతో అవసరమున్న చోట పైపు లైన్ నిర్మాణ పనులను చేపట్టారు.వాటిని కాంగ్రేస్ నాయకులు ప్రారంబోత్సవాలు చేయగా స్పెషల్ ఆఫీసర్లు కనిపించకపోవడం పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ప్రారంబోత్సవాలు చేశారు.ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో స్పెషల్ ఆఫీసర్లు కపిపించగ పోగా కొన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు కూడా లేకపోవడం గమనార్హం.గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగిసాగ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్లు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.

# అదుపు తప్పి పంట చేనులోకి దూసుకెళ్లిన కారు

నడికూడ,ప్రభాతవార్త:

పరకాల హుజురాబాద్ ప్రధానరోడ్డులోని నడికూడ మండల శివారులో కారు అదుపు తప్పి పంట చేనులోకి దూసుకెళ్లింది.అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకులు సురక్షితంగా భయటపడ్డారు.వారు ఎల్కతుర్తి మండలానికి చెందిన ఐదురుగు భూపాలపల్లిలోని ఓ మ్యారేజ్‌కి వెళ్లి తిరిగి వస్తుండుగా నడికూడ శివారు నర్సక్కపల్లి నడికూడ మధ్యలో ఈ ప్రమాదం జరిగింది.

## విద్యుత్‌షాక్ తగిలి యువకుడు మృతి

పర్వతగిరి, మార్చి 16, (ప్రభాతవార్త)

విద్యుత్‌షాక్ తగిలి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గుగులోతుతండాలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ గుగులోతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గుగులోతు వెంకన్న(28) లంబాడ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ తన ఇంట్లో ఉదయం 7గంటల సమయంలో బట్టలు ఆరవేయడానికి వాడే తీగకు విద్యుత్ వైరు తగిలి విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతిచెందాడన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు భార్య చిట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గుగులోతు వెంకన్న తెలిపారు.

## నాయబ్ తహసీల్దార్‌పై దాడిచేసిన వ్యక్తుల అరెస్ట్

జనగామ టౌన్, మార్చి16 (ప్రభాతవార్త) :

జనగామ తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌పై దాడిచేసిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి తెలిపారు. సీఐ రఘుపతి రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 15న (శుక్రవారం) ఎమ్మార్వో కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించి నాయబ్ తహసీల్దార్ జగన్‌పై భూమి రిజిస్ట్రేషన్ విషయంలో దాడి చేయగా శనివారం వడ్లకొండ గ్రామానికి చెందిన ముల్కల శ్రీనివాస్, ముల్కల రాజు, ముల్కల మల్లేశ్, ముల్కల వెంకటేశ్, ముల్కల నాగరాజు, ముల్కల తరుణ్ లను ఎస్ఐ ఎం.భరత్ అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సీఐ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులపై ఎవరైనా దాడికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## గుండెపోటుతో గార్లవాసి కార్యదర్శి రాకేష్ మృతి

గార్ల, మార్చి16 (ప్రభాతవార్త):

ఉద్యోగరీత్యా నెల్లికుదురు మండలంలో ఉంటున్న మండల కేంద్రానికి చెందిన బూరగడ్డ రాకేష్(30) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జెండాబజార్‌లో నివాసం ఉంటున్న బూరగడ్డ ఈశ్వరలింగం కుమారుడు రాకేష్ నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెంలో గ్రామపంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందంటు బాధపడుతుండగా వెంటనే అంబులెన్స్‌లో హనుమకొండలోని ఆసుపత్రికి తరలించింది చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు రాకేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. గార్లమండల కేంద్రంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 16 (ప్రభాతవార్త)

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. రంజాన్ మాస క్యాలెండర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు ఎంఎ సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, చిలుకూరి బాలు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, సిద్దునాయక్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా, సల్మాన్‌ఖాన్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

చెన్నారావుపేట, మార్చి 16, (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం రాత్రి నెలకొంది. పత్తినాయక్‌తండాకు చెందిన బానోతు అనిత-వెంకన్న దంపతులతో పాటు వారి కుమార్తె ద్విచక్ర వాహనం మీద నుండి నెక్కొండకు వెళుతున్నారన్నారు. ఈ క్రమంలో స్థానిక మోడల్ పాఠశాల, రామన్నకుంటతండా సమీపంలో ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు చెట్టువిరిగి అడ్డంగా పడిందన్నారు. వెళుతున్న వీరు గమనించగా ప్రమాదవశాత్తు క్రిందపడిపోయాడన్నారు. ఈ ప్రమాదంలో అనితకు తీవ్ర గాయాలు కాగా వెంకన్న, కూతురికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. వెంటనే బాధితులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. -స్పందించిన ఎస్ఐ....

కాగా స్థానికులతో సమాచారం అందుకున్న ఎస్ఐ అరుణ్ వెంటనే సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించారన్నారు. అలాగే చెట్టు రోడ్డుపై పడిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతుండగా ఎస్ఐ స్థానికులైన రాజ్‌కుమార్, వెంకన్న, రాంచంద్, రవి, వీరన్నల సహాయంతో చెట్టును తొలగించే పనులు చేపట్టారు. రాత్రి పూట ఇలా స్పందించి పోలీసులు వెంటనే రావడంతో స్థానికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

### జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు..

### ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు తుచ తప్పక పాటించాలి..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టర్ లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని,మే 13 న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు పరిశీలన చేసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 5 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈవిఎం కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో మతం, కులం, ప్రాంతాలపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం,



తప్పుడు ప్రచారాలు చేయడం ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం నేరమని, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు సత్వర అనుమతులు జారీ చేస్తామన్నారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారి క్రమపద్ధతి ప్రకారం అనుమతి ఉంటుందని చెప్పారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం చేయడానికి అనుమతి లేదని తెలిపారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంగనపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు కానీ, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి-విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లె, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వేస్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాల్లో 48 గంటల వ్యవధిలోను, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలోను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించాలని డిపిఆర్వోను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పి కిరణ్ ఖార్గే,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్పికిరణ్ ఖార్గే, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలుస్తాం

కొత్తగూడ మార్చి 16 (ప్రభాతవార్త)



మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలుస్తాం అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ ఎంపీ(ఎస్టీ) స్థానం లో ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లంబాడా సామాజిక వర్గానికి సీట్లు కేటాయించి 4 లక్షల ఆదివాసీలను అవమాన పర్చినారని అన్నారు.పార్లమెంట్ స్థానం లో గోదావరి లోయ ములుగు పినపాక భద్రాచలం ఇల్లందు లో ఆదివాసీ ఎమ్మెల్యేలు గెలిచిన టికెట్ రాలేదు అన్నారు.అందుకే దీనిని ఆత్మగౌరవ రాజకీయ పోరాటంగా తీస్కొని అత్యధిక మెజార్టీ తో గెలిచి రాజకీయ పార్టీల లంబాడి ల మేడలు వంచుతాం అని అన్నారు.ఒక పక్కా లంబాడీలు ఎస్టీలు కాదు ఆర్టికల్ 344 రాజ్యాంగ సవరణ లేకుండా అక్రమంగా ఎస్టీ జాబితా లో చేర్చారు అని అన్నారు.అని ఉవ్వెత్తున ఉద్యమం లేపి రాష్ట్ర వ్యాప్తం ఆందోళనలు చేసిన కానీ కనీసం సామాజిక కోణం కాజకీయ పార్టీలకు లేదు అన్నారు.అందుకే ఆదివాసీ యువత విద్యార్థులు ఏకం అవ్వాలని అన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో తుపాకులగూడెం,దేవాదుల,దుమ్ముగూడెం ప్రాజెక్టుల నుండి 13 లక్షల ఎకరాలకు మైదాన ప్రాంతాల కు నీరు పోతున్నాయి అని కానీ ఎంపీ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎకరాకు కూడా లేవు అన్నారు.ఓపెన్ కాస్ట్ ల పేరిట వేల కోట్లు విలువ చేసిన బొగ్గుతవ్వకాలు చేపట్టి చట్టాలను ఉల్లంగించి చేసిన అడిగే నాధుడు లేదు అన్నారు.అత్యధిక ఫ్యాక్టరీలు,బిపిఎల్,మణుగూరు థర్మల్ పవర్ ప్రాజెక్ట్, కేటిపిఎస్ లాంటి సంస్థల నుండి వచ్చే నిధులలో వాట కూడా స్థానిక ఆదివాసీలకు ఆంధ్ర పరిస్థితి లేదు,అందులో ఉద్యోగాలు కూడా మైదాన ప్రాంత వలస వాధులే అనుభవిస్తున్నారని అన్నారు. అక్రమ ఇసుక మాఫియా గోదావరి నదిని రక్తం ల పిల్చుకుని తింటుంది అన్నారు.కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రాజకీయ కుట్రలతో బందించ బడింది అని అన్నారు.ఏజెన్సీ ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత చెల్లా చెదురు అవుతున్నారని అన్నారు.నేటికీ ఐఐటీ, నీట్ సెంట్రల్ విశ్వ విద్యాలయాల్లో మెడికల్ కాలేజీల్లో 90 శాతం సీట్లు లంబడీలవే అన్నారు.ఉద్యగ ఉపాధి రాజకీయ రంగాలలో కూడా అన్యాయమే అన్నారు.అందుకే లంబాడీ లతో జరిగే ఈ పోరాటం లో ఆదివాసీ యువత విద్యార్థులు ఈసారి సైనికుల్లా పని చేయాలి అన్నారు.దళిత బహుజన వర్గాలు గిరిజనేతర సామాజిక వర్గాలు కూడా ఆదివాసీలకు జరిగే అన్యాయం పట్ల సామాజిక కోణంలో ఆలోచించి ఓట్లు వేసి మా పోరాటానికి మద్దతు తెలుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలు

## -బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్ట్ల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగల్లాగా వ్యవహరించి కల్వకుంట్ల కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అధికారం తమ చేతిలోకి రాగానే నిజాయితీగా ఉన్న బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాటు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తాము భయపడే ప్రసక్తే లేదని సూచించారు. తమపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హెచ్చరి ంచారు.



ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా శుక్రవారం అని తెలిసి కూడా ఆమెను విచారణ పేరుతో ఇంటిలో సోదాలు నిర్వహించి కావాలని సాయంత్రం అరెస్ట్ చేసిన ఈడి సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కనబెట్టి ఇలాంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. అరెస్ట్లను తాము తీవ్రంగా ఖండి స్తున్నామని సూచించారు. ఇలాంటి అరెస్ట్లు తమ పార్టీ నాయకులకు కొత్తవి కాదని ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్ట్లు జరిగిన భయపడలేదని సూచించారు. అక్రమ అరెస్ట్లు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి న సమయం వస్తుందని అన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం

# దళిత రిపోర్టర్‌పై దాడి చేసిన నిందితులని శిక్షించాలి

## -కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



సమాజంలో జరుగుతున్న రేషన్ బియ్యం, ఇసుక మాఫియా వంటి అక్రమాలపై నిజాలు రాస్తూ పత్రిక ధర్మాన్ని పాటిస్తున్న దళిత రిపోర్టర్ పై దాడి చేసిన నిందుతులను కఠినంగా శిక్షించాలని కాటారం ఎమ్మార్పిఎస్ మాదిగ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ శనివారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యుడు గా ఉన్న ప్రజాజ్యోతి రిపోర్టర్ పత్రిక ద్వారా అక్కడి పరిధిలో చోటుచేసుకుంటున్న అక్రమాలపై కథనాలు ఇవ్వగా కొందరు వ్యక్తులు దాడికి పాల్పడడం దారుణమని దీన్ని ఎమ్మార్పిఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చిరంజీవి మాదిగ మండిపడ్డారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కల్గించిన ఎంతటి వ్యక్తులనైన వదిలి పెట్టొద్దని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని చిరంజీవి మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.

# వేసవిలో మొక్కలను జాగ్రత్తగా చూడాలి

## -ఉపాధి ఏపిఓ గిరి హరీష్

మల్హార్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం, ఎడ్లపల్లి, కొయ్యూరు గ్రామాల నర్సరీలను శనివారం ఉపాధి ఏపిఓ గిరి హరీష్ సందర్శించారు. ఈసందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ..వేసవికాలం ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో క్రమక్రమంగా ఎండ, ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉండడంతో మొక్కలు వాడిపోయి చనిపోయే ప్రమాదం ఉందని, నర్సరీలలో షెడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని, ఉదయం, సాయంత్రం రెండుసార్లు వాచర్‌తో వాటరింగ్ చేయించాలని, ఖాళీగా ఉన్న బ్యాగ్సలలో లోకల్ స్టంప్స్ కానీ విత్తనాలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు భాస్కర్, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రవిశంకర్, రాజేందర్ పాల్గొన్నారు.

# రేపటి నుండి 144 సెక్షన్ అమలు

కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 16, ప్రభాతవార్త




మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభ మవుతున్న తరుణంలో భూపాలపల్లి ఆర్డీఓ ఆదేశాల మేరకు పరీక్షలు సజావుగా సాగేందుకు 144సెక్షన్ అమలులో ఉంటుందని మహదేవపూర్ తహశీల్దార్ ప్రహ్లాద్ శనివారం తెలిపారు. పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద ఉదయం 8:30గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు విధులు నిర్వహిస్తారని తహశీల్దార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపిపి మలహాల్ రావు

మల్హార్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామంలో రూ.29లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ నిర్మాణానికి ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు స్థానిక ఎంపిటీసీ అవిరినేని ప్రకాష్ రావుతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చెప్యాల రామారావు, గ్రామశాఖ అధ్యక్షులు నేరేడుగొమ్మ రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు లింగన్నపేట మురళి, డిసిసి కార్యదర్శి అవిరినేని రూపేష్ రావు, మాజీ ఎంపిటీసీ భూక్య రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, మాజీ వార్డు సభ్యులు మేకల రాజయ్య, లింగన్నపేట శ్రీధర్, రేవెళ్లి లింగయ్య, అబ్దుల్ హకీం, నాయకులు ముక్కెనవేన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -పాల్గొన్న ఎంపిపి, వైస్ ఎంపిపి, ప్రజాప్రతినిధులు, అధికారులు

మల్హార్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలలో వేసవికాలం నేటి అవసరాల నిమిత్తం సీసీ రోడ్ల నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. మండలకేంద్రమైన తాడిచర్లలో నీటి అవసరాల నిమిత్తం 8.25లక్షలతో పైప్‌లైన్, నూతన బోరువేల్స్ నిర్మాణం, పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ వాడలకు రూ.75లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. అదేవిధంగా రుద్రారం గ్రామంలో నీటి అవసరాల నిమిత్తం మూడు చోట్ల బోర్‌వేల్స్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, వైస్ ఎంపిపి బడితల స్వరూప-రాజయ్య, ఎంపిడిఓ శ్యాంసుందర్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, తాజా మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కనిపిస్తే సమాచారం ఇవ్వండి

## -కాళేశ్వరం ఎస్సై భవాని సేన్

కాళేశ్వరం, మార్చి 16, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో నరసింహులు పేట గ్రామం మహబూబాబాద్ జిల్లాకు చెందిన కర్ల వెంకన్న దర్శనానికి వచ్చి తప్పిపోయాడు. ఇట్టి ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై భవాని సేన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

# తాగునీరు బోరు ఏర్పాటుకు భూమి పూజ

కాళేశ్వరం, మార్చి 16, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో ఎస్సీకాలనీ 1వ వార్డులో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు గాను మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ నిధుల నుండి రూ.2లక్షలు మంజూరు చేయగా శనివారం కాళేశ్వరం ఎంపిటీసీ రేవెల్లి మమత-నాగరాజు బోర్ ఏర్పాటుకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో రేవెల్లి శ్రీనివాస్, బందెల రాములు, కోండ్ర సడవలి, బందెల సంపత్ తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో ప్రదర్శించే సమయస్ఫూర్తి ఏకాగ్రత వైపు మళ్లించాలి

## -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బంధు సాయిలు

## -యువకులు గొప్ప లక్ష్యాన్ని ఎంచుకోవాలి

## -కాటారం ఎస్సై మ్యాక అభినవ్

## -ప్రస్తుత సమాజంలో యువకులకు క్రీడలు అవసరం

## -కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ఇప్పలగూడెంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా 14, 15తేదీలలో ఇన్విటేషన్ టీంలతో నిర్వహించిన బ్యాట్మెంటన్ టోర్నమెంటు ముగింపు సభకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంధు సాయిలు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, ఎంపిపి పంతకాని సమ్మయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్న వయసులోనే దేశం కోసం ఉరికంభ: ఎక్కి భరతమాత దాశ్యంకలాలు తెంపడానికి తన ప్రాణాల్ని లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్‌ను అధ్యయనం చేసుకోవాలన్నారు. యువకులు క్రీడల్లో ప్రదర్శించే సమయస్ఫూర్తి ఏకాగ్రత అధ్యయనం వైపు మళ్లించాలని అన్నారు. యువకులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులకు క్రీడలు అవసరమన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్, మండల అధ్యక్షుడు కనుకుల పవన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై విసుగు చెందిన ప్రజలు

**- సీఎం రేవంత్, ఎమ్మెల్యే**

**నాయిని సమక్షంలో పార్టీలో చేరిక**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసుగుచెంది ప్రజలు కాంగ్రెస్ బాటపడుతున్నారని బడుగు బలహీన వర్గాల పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో, మాజీ ఎమ్మెల్సీ, వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.



బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్, వరంగల్ పశ్చిమ కార్పొరేటర్ 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు, 54వ డివిన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎంను కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీరజాలి, తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, మామిళ్ల రాజు, అజీజ్‌ఖాన్‌లు మర్యాదపూర్వకంగా కలిశాఉ. మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, అబుబాకర్, మర్రి జనార్ధన్‌పటేల్, బొజ్జ సమ్మయ్య, నలుబోల సతీష్, డా.శ్రావణ్‌కుమార్, యుగేందర్, రత్నాయక్, గాండ్ల స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన గజ్జి విష్ణు

పరకాల, మార్చి 16, ప్రభాతవార్త



పరకాల మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన అశ్విత వెంకటేష్ దంపతుల కుమారుడికి తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల రూపాయలు అవుతుందని తెలుసుకొన్న కాంగ్రెస్ యువ నాయకుడు గజ్జి విష్ణు తనవంతు సహాయంగా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఎవరైనా సహాయాన్ని అందించాలనుకుంటే 9959600224 ఫోన్ పే చేసి మీ సహాయాన్ని అందించాలని వెంకటేష్ కోరారు. కోగిల అర్జున్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఉద్యమ చరిత్రను తెలిపే చిత్రం రజాకార్

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి**

పరకాల, మార్చి 16,ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది ఉద్యమకారులు రజాకార్ల చేతిలో మృతి చెందిన సంఘటనలు పరకాల చరిత్ర మనందరికీ చేప్తూనే ఉందన్నారు.శనివారం పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో రజాకార్ చిత్రాన్ని పరకాల బిజెపి నాయకులు వీక్షించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ప్రాంత స్వతంత్ర ఉనికిని కాపాడుకునేందుకు ఎంతోమంది వీరులు రజాకార్‌లతో పోరాడిన సన్నివేశాలను చరిత్రను ఎక్కించిన చిత్రం రాజాకార్ చిత్రమన్నారు.దక్కన్ ప్రాంతంలో రజాకార్లు చేసిన హింసకాండ,మన మహిళలపై చేసిన వికృతి చేష్టలను,ప్రజల దాన,మాన ప్రాణాలు కాపాడేందుకు తెలంగాణ సౌరులు పోరాడిన రీతిని చూస్తే మన రోమాలు లేచాయని అన్నారు.పరకాల ప్రాంతంలో రజాకారులను ఎదిరించి పోరాడిన ఎంతోమంది ఉద్యమకారులను మన ముందు కనపడే విధంగా రజాకార్ సినిమా తీయడం జరిగిందని రజాకార్ సినిమాను చూసి ప్రతి ఒక్కరు మన చరిత్రను తెలుసుకోవాలని కోరారు.మన చరిత్ర తెలుసుకొని తీసిన రజాకార్ సినిమా చిత్ర యూనిట్‌కు పరకాల ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, బీరం రాజీరెడ్డి, తడ్క విక్రమ్ గౌడ్, దాసరి వెంకన్న, కృపాకర్ రెడ్డి, బిజెపి నాయకులు ఉడుత చిరంజీవి, మహేందర్ రెడ్డి, జూపాక ప్రదీప్ ఉన్నారు.



## పైపులైన్ పనులకు శంకుస్థాపన

రాయపర్తి,మర్చి,ప్రభాతవార్త

వేసవిలో ప్రజలకు నీటి కోరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకువాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అదేశాలతో శనివారం రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో ఆర్‌డబ్లూఎస్ అధికారులు మంచి నీటి సరఫరాకు పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవిందర్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు పాశం నరోత్తంరెడ్డి,గెబ్బెట బాబు,కూమారస్వామీ,ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్టీసిలో హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై ఆర్టీసి యాజమాన్యం ప్రభుత్వం పునరాలోచన చేయాలి

**-టిఎస్‌ఆర్‌టిసి ఎన్ఎంయూ వరంగల్ రీజినల్ కార్యదర్శి యాకస్వామి విజ్ఞప్తి**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఆర్టీసీలో 16 శాతం మధ్యంతర భృతిని స్వల్పంగా పెంచి 21 శాతం ఫిట్మెంట్‌గా నిర్ణయించడంతో అతి స్వల్ప ఆర్థిక లబ్ధితో నిరాశలో ఉన్న కార్మికులు హెచ్‌ఆర్‌ఏను 30 శాతం నుండి 24 శాతంకు తగ్గించడంతో ఆర్టీసి కార్మికులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారని యాకస్వామి అన్నారు. 30 శాతం ఉన్న ప్రాంతాల్లో 24 శాతం చేయడం, 20 శాతం హెచ్‌ఆర్‌ఏ ఉన్న ప్రాంతాల్లో 17 శాతంకు తగ్గించడం అమలుకు ఆదేశాలు జారీ చేయడం ఆర్టీసీ కార్మిక వర్గానికి తీవ్ర నష్టదాయకమని, బాదాకరమని ఆర్టీసి యాజమాన్యం పునరాలోచన చేసి వెంటనే పాత హెచ్‌ఆర్‌ఏ రేట్లను యదావిధిగా కొనసాగించాలని ఎన్ఎస్‌యూ వరంగల్ రీజినల్ కార్యదర్శి యాకస్వామి, ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త



పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఛీఫ్ సూపరిండెంట్ సీఎస్ పాక రమేష్‌బాబు తెలిపారు. శనివారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల సెంటర్ నెంబర్11025లో 164 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఇన్విజిలేటర్ల సమావేశం నిర్వహించి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రైవేటు స్కూల్ వాళ్ల డ్యూ ఫీ గురించి ఒత్తిడి తెస్తే ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌లను అనుమతించడం జరుగుందన్నారు. పరీక్షా సెంటర్‌లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫీసర్ పీ.కుమారస్వామి, సీసీ బి.కుమారస్వామి, 10మంది ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## ఏఎస్‌ఆర్టీయు స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వీసీ సజ్జనర్

ప్రభాతవార్త- బాలసముద్రం:




కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండర్ టేకింగ్స్ (ఏఎన్‌ఆర్‌టియూ) స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్గఆ టీఎస్‌ఆర్టీసి ఎండీ సజ్జనర్, ఐపీఎస్ ఎన్నికయ్యారు. న్యూడిల్లీలోని ఇండియా హబిటెంట్ సెంటర్‌లో జరిగిన ఏఎస్‌ఆర్టీయు 54వ జనరల్ బాడీ మీటింగ్‌లో స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా దేశంలోని ఆర్టీసీల ఎండీలు టీఎస్‌ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవీలో ఆయన ఏడాది పాటు కొనసాగుతారని ఏఎస్‌ఆర్టీయూ ప్రకటించింది. అలాగే స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా టిఎస్‌ఆర్టీసీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్(సీఎంఈ) రఘునాథరావు ఎన్నికైనట్లు తెలిపారు. స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైనా వీసీ సజ్జనర్, ఐపీఎస్‌కి ఏఎస్‌ఆర్టీయూ వైస్ ప్రెసిడెంట్, ఏపీఎస్‌ఆర్టీసి ఎండీ ద్వారక తిరుమలరావు, ఐపీఎస్, ఇతర రాష్ట్రాల ఆర్టీసి ఎండీలు అభినందనలు తెలియజేశారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త

వరంగల్ పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక గ్రామంలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌కు వర్దన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్.నాగరాజు శంకుస్థాపన చేసిన అనంతరం గోపనపల్లి శ్రీదూడెల మల్లన్నస్వామి వారి దేవాలయ చైర్మన్ రాధికచే నూతన ప్రమాణస్వీకార చేయించిన అనంతరం వర్దన్నపేట మండల పరిధిలోని చేన్నారం గ్రామంలో 30లక్షల రూపాయలతో సైన్స్ ల్యాబ్, సీసీ రోడ్ల శంకుస్థాపన చేసిన అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నల్లబెల్లి గ్రామంలో 30 లక్షల



రూపాయలతో సైన్స్ ల్యాబ్, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం రామారం గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వర్దన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 8లక్షల 50వేల రూపా యలతో కిచెన్‌షెడ్ కోసం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, ఎద్దు సత్యన్న, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులతోనే మన బతుకులు ..

గొత్తికోయలు కొత్త అడవులు నరికితే మీకే నష్టం
పోడు భూములకు మంచి రోజులు వస్తాయి
చీకట్లో ఉండకుండా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సోలార్ దీపాలు
ఏ సమస్య ఉన్నా అధికారులకు చెపితే పరిష్కరిస్తారు
కామారంలో హనుమాన్ గుడి వద్ద భూమి పూజ
శిశు సంక్షేమం, పీఆర్ శాఖల మంత్రి సీతక్క



మేడారం, ప్రభాతవార్త :

అడవులతోనే మన బతుకులు అని గొత్తికోయలకు తెలిసి వచ్చే విధంగా అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తాడ్వాయిలోని వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ ఆవరణలో తహసిల్దార్ తోట రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి, వెంకటాపురం, వాజేడు, మండలాలకు చెందిన గొత్తికోయ గిరిజనులను పిలిపించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు గొత్తికోయలకు సోలార్ దీపాలను అందజేశారు. హెచ్‌డీఎఫ్‌సీ సంస్థ చైర్మన్ విశాల్‌పాటిల్ ఆధ్వర్యంలో అన్ని కుటుంబాలకు సోలార్ లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. అడవుల్లో నివసించే గొత్తి కోయలు కొత్తగా అడవిని నరకవద్దని తెలియకుండా నరికివేస్తే మీకే నష్టం జరుగుతుందని సూచించారు. అంతేకాకుండా పోడు భూములకు మంచి రోజులు వస్తాయని, తీపి కబురు అందించారు. 30 సంవత్సరాలుగా ములుగు జిల్లాలోని తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపురం, వాజేడు, మంగపేట, ములుగు, వెంకటాపురం, మండలాల్లో పలు గ్రామాల్లోని అడవుల్లో చీకట్లో నివసిస్తున్నారు. కరెంటు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గతంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నిర్వాహకులకు తెలియజేశారు. సహృదయంతో కేవలందించాలని బ్యాంకు నిర్వాహకులు అన్ని గొత్తికోయ కుటుంబాలకు సోలార్ దీపాలను ఉచితంగా అందజేశారు. ఈ సోలార్ దీపాలను మంత్రి సీతక్క గొత్తికోయలకు పంపిణీ చేశారు. ఏ సమస్య ఉన్నా అన్ని శాఖల అధికారులకు చెప్పినట్లు అయితే పరిష్కరిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఐటీడీఏలో పీవో చిత్రమిశ్ర గ్రీవెన్స్‌డేను నిర్వహిస్తున్నారు. గొత్తికోయలు ఈ ఆఫీసుల వద్దకు వెళ్ళినట్లు అయితే సమస్య పరిష్కారం అవుతుంది. అదేవిదంగా అడవులకు సంబంధించిన విషయాలు అయితే జిల్లా అధికారి రాహుల్‌జాదవ్ దృష్టికి తీసుకెళ్ళినట్లు అయితే పరిష్కార మార్గాలు చూపుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ చెప్పిన విధంగా తప్పకుండా సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం కామారంలోని హనుమాన్‌గుడి వద్ద భూమి పూజ చేశారు. గుడి నిర్మాణం, ప్రహరీగోడకు చేయూతనిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో, అదనపు కలెక్టర్ శ్రీజ, డీఎఫ్‌వో, ఆర్యెలు సాంబయ్య, సునీల్, వీఆర్‌ఏలు, రాంబాబు, శ్రీనివాస్, సాయి, పార్టీ నాయకులు బొల్లు దేవేందర్, ముజాఫర్ హుస్సేన్, పాక సాంబయ్య, పాకా రాజేందర్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, పులి సంపత్‌గౌడ్, యానాల సిద్దిరెడ్డి, రంగనబోయిన జగదీష్, తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన ముస్లిం సోదరులు

వెంకటాపూర్, మార్చి 16, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ముస్లింల ప్రార్థనా మందిరం మదీన మజీదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)ను కలాం ఫౌండేషన్ అధ్యక్షులు స్థానిక ముస్లిం పెద్దమనిషి మహ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో శాలువా కప్పి స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సాదిక్, మక్బూల్, హుస్సేన్, సయ్యద్ ఖాసిం, పఠాన్ ఖాన్ హుస్సేన్, మత గురువులు నూరిష్, సర్వరాజ్, బిజెపి నాయకులు కారుపోతుల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోతు రవిచందర్, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం కేంద్రంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

జిఎస్పీ ములుగుజిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రతాప్



వాజేడు, మార్చి 16, ప్రభాతవార్త:

ఆదివాసీ యువత కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని జిఎస్పీ ములుగు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వాజేడు మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు పై సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ భూభాగమైన భద్రాచలం కేంద్రంలో ఆదివాసీ యువత కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీ చట్టాలు, జీవోలు ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యంతో ఆ చట్టాలు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలు మేల్కొని ఉద్యమించకపోతే భవిష్యత్‌లో ఆదివాసీలు మైనార్టీలో పడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. రాజకీయ నాయకులకు సత్తా ఉంటే 1/70, పెసా చట్టాలను అమలు చేయాలని హెచ్చరించారు. న్యాయ కళాశాల ఏర్పాటుపై 100 రోజుల దండ యాత్రకు ఆదివాసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటుపై రానున్న జూన్ మొదటి వారంలో చలో హైదరాబాదు కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ( ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణ, పాయం కృష్ణ, రాజేష్, చంటి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

కాజీపేట,ప్రభాతవార్త

రక్తదానం చేసేలా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు కొనియాడారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఈఎల్ఎస్) కాజీపేట బ్రాంచి సెక్రటరీ కుర్ర పల్లి రవీందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు. అంతకు ముందు మహిళల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ నేత కర్ర యాదవరెడ్డి, ఆలిండియా పోస్టల్ యూనియన్ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు, నాయకులు గొట్టిముక్కుల సాగరిక రమాకాంత్‌రెడ్డి, మాధవరావు, సంజీవ, విజయ్‌కుమార్, కిషన్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## పౌష్టికాహారంతో బాలలకు సంపూర్ణ ఆరోగ్యం

సిడిపిఓ స్వాతి, సిసిఐ రాణి



వెంకటాపూర్, మార్చి 16, ప్రభాతవార్త :

పౌష్టికాహారంతోనే బాలలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సిడిపిఓ స్వాతి, సిసిఐ రాణి అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ములుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో వచ్చే చిరుధాన్యాలు, గుడ్లు, ఆకు కూరలు వలన కలిగే లాభాలను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో మహిళలు గర్భిణీలు, బాలికల, పిల్లల రక్తహీనత తగ్గించేందుకు కృషి చేయాలని తెలిపారు. మహిళలు, పిల్లలకు ఎలాంటి సమస్య ఉన్న 181, 1098 ఫోన్ చేసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఎల్‌సిఓ నరేష్, సిహెచ్‌ఎల్‌సిఆడబ్యూ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు కాంతాల మంజుల, చంటి రజిత, షాహీన్ సుల్తానా, ఫరీదా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

తెల్లకంకి నివారణకు చర్యలు చేపట్టాలి
ములుగు ఏడీ. కె. శ్రీపాల్
వెంకటాపూర్ ఎంఏఓ ఎం. కళ్యాణి



ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని రామాంజపూర్ గ్రామంలో ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్, మండల వ్యవసాయాధికారి ఎం. కళ్యాణి, వ్యవసాయ విస్తరణాధికారి సిహెచ్. కావ్యతో కలిసి శనివారం వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పొలాలకు దుబ్బు చేసే దశ నుండి చిరుపొట్ట దశలో ఉన్నాయని, కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని తెలిపారు. దీనితో తెల్ల కంకులు ఎక్కువగా వచ్చి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. దీని నివారణకు ముందస్తుగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రా. లేదా క్లోరాంట్రానిలి ప్రోల్ 60 మి.లీ లేదా ఐసోప్రోథియోలేన్ 120 మి.లీ పిచికారి చేయాలని సూచించారు. నత్రజని ఎరువులు అధిక మొత్తంలో వాడడం వలన అగ్గితెగులు ఆశించే అవకాశం ఉందని, నివారణకు ఎకరాకు కాసుగామైసిన్ 500 మి.లీ లేదా అజాక్సిస్ట్రోబిన్, ట్రైసైక్లోజోల్ 200 మి. లీ ఎకరాకు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

గణపురం, మార్చి 16, ప్రభాతవార్త

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, కొండాపూర్ ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డిలు ఆశీర్వదింపజేశారు. సీతారాంపూర్ గ్రామంలోని చౌదరి దేవక్క రవిల ప్రథమ పుత్రిక అనూష మధుకర్, రంగయ్యపల్లి గ్రామంలోని మామిడి తిరుపతమ్మ నర్సయ్యల ప్రథమ పుత్రుడు రజనీకాంత్ ప్రవళిక వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీతారాంపూర్ అధ్యక్షులు వైనాల వెంకటేష్, యూత్ అధ్యక్షులు మీనుగు అశోక్, ఒడెల రమేష్, గంధం సురేష్, గంధం రాజేందర్, కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌లు పంపిణీ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి.. చాప బాబు దొర

**ఏటూర్‌నాగారం, మార్చి 16, ప్రభాతవార్త:**

ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షల నిమిత్తం ఏటూర్‌నాగారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్పోర్ట్స్ బాలుర పాఠశాల విద్యార్థులకు శనివారం రెసిడెన్సియల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాప బాబు దొర ఆధ్వర్యంలో పదోతరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్స్, షార్ప్‌నర్స్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు దొర విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను సాధించి చదువుకున్న పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని, భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు జెడ్జిలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, తహీసల్దార్‌లు, ఎంపిడీవోలుగా మంచి ఉద్యోగాలు సాధించి స్థిర పడ్డారని అన్నారు. త్వరలో జరగనున్న పదోతరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన రెసిడెన్సియల్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 5 వేల నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజారావు, రెసిడెన్సియల్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొమరం ప్రభాకర్, కార్యదర్శి పురుషోత్తం, భవానీ శంకర్, రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.




## కవిత అరెస్టుకు నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**తరిగొప్పుల, మార్చి16 ప్రభాతవార్త :**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడంపట్ల మండలకేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. దీంతో కాసేపు వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు స్పందించి ధర్నాను చేస్తున్నవారిని చెదరగొట్టి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, తాళ్లపల్లి పోషయ్య, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, రాజేశ్వర్‌గౌడ్, సుంకరి రాజయ్య, జూంలాల్‌నాయక్, బాలునాయక్, సిద్దిని మైపాల్, తుపాకుల సత్తయ్య, బూస యాదగిరి, కంబం సంపత్, నేతుల సత్తయ్య, జైపాల్ పాల్గొన్నారు.

## శ్రీకోందడరామస్వామి ఆలయు ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం



**లింగాలఘణపురం, మార్చి16 ప్రభాతవార్త :**

మండలంలోని నవాబుపేట శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశానుసారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. నవబుపేట, జీడికల్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం లింగాలఘణపురం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బూడిద సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారామచంద్రస్వామి దేవస్థాన నవాబుపేట ఉత్సవ కమిటీ వర్కింగ్ చైర్మన్ మైదం ప్రభాకర్, ధర్మకర్తలు చింతల భిక్షపతి, మేకపోతుల నరసింహులు, ఎన్.నర్సింహులు, పయ్యాముల కనకరాజు, వై.కృష్ణ, బైరు శ్రీనివాస్, జె.కేతమ్మ, బి.యాదగిరి, డి.ఉప్పలయ్య, పి.మల్లయ్య, వెంకటయ్య, రామ్మూర్తి ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈసందర్భంగా వారికి చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుర్రెముల మోహన్, రంపె రమేష్, ఎల్లాగౌడ్, అర్చకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల నిరసన



**రఘునాథపల్లి, మార్చి16 ప్రభాతవార్త :**

జనగామ నాయబ్ తహసీల్దార్ జగన్‌పై జరిగిన భౌతికదాడికి నిరసనగా రఘునాథపల్లి మండల రెవెన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు. శనివారం రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జనగామ నాయబ్ తహసీల్దార్‌పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఎంఆర్ఐ బాలరామస్వామి, ఏఆర్ఐ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్‌లు అనిత, ఐలుమల్లయ్య, శారద, రికార్డ్ అసిస్టెంట్‌లు రవీందర్, అనిల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు జాటోతు ఠానూనాయక్



**తరిగొప్పుల, మార్చి16 ప్రభాతవార్త :**

సేవాలాల్ సేన తరిగొప్పుల మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో జరిగే గిరిజన ముద్దుబిడ్డ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జాటోతు ఠానూనాయక్ వర్ధంతి సభను జయప్రదం చేయడం కోసం సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు సభావాట్ అల్పతినాయక్ ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ముడావత్ రాజునాయక్ మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రారంభమైందని, జనగామ ప్రాంతంలో పెత్తందారుల ఆక్రమణలను గిరిజనులు తిప్పికొట్టారని, ఇందులో జాటుతో ఠానూనాయక్ పాత్ర కీలకమని, ఆయన వీరమరణం గిరిజన జాతికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేవరుప్పులలోజరిగే ఆయన వర్ధంతి సభకు గిరిజన బిడ్డలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్‌నాయక్, జానునాయక్, రఘునాయక్, రామ్‌సింగ్‌నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కాకతీయ యూనివర్సీ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి

**ప్రభాతవార్త- బాలసముద్రం:** కాకతీయ యూనివర్సిటీ భూములకు కబ్జాదారుల నుండి కాపాడాలని బిజెపి హనుమకొండ వరంగల్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్‌కి వినతిపత్రం అందించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, రెండు జిల్లాల నాయకులు, తీగల భరత్‌గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చల్లా జైపాల్‌రెడ్డి, కనుకుంట్ల రంజిత్, వన్నాల వెంకటనారాయణ, జన్ను మధు, మార్టిన్ లూథర్, రఘునరెడ్డి, భరత్‌వీర్, అరణ్యరెడ్డి, శ్రీరాంరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## సీపీఎం ఆధ్వర్యంలో వెలసిన గుడిసెలు

- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ



**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నరామన్‌చర్ల శివారు 174సర్వేనంబర్‌లోని ఎనిమిది ఎకరాలు ఇటీవల ప్రుత్వ పరం చేసుక్ను భూమిలో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో రెండువందలమంది అక్రమంగా వేసిన గుడిసెలను పోలీసులు తొలగించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, గుడిసెవాసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈసందర్భంగా తోపులాటలు జరిగాయి. ఇది ప్రభ్తువ భూమి అని అనుమతులు లేకుండా గుడిసెలు ఎలా వేస్తారని అధికారులు పోలీసులు వారిని ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య తోపులాటలు జరిగాయి. వెంటనే పోలీసు బలగాలు రంగంలోకి దిగి పేదలు వేసిన గుడిసెలను తొలగించి ఇందుకు బాధ్యులైన నలుగురు సీపీఎం నేతలు చుంచు విజేందర్, రామగళ్ల అశోక్, మని, ఉదయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా ఏసీపీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేయాలే తప్ప ఇలా అక్రమంగా గుడిసెలు వేసుకోవద్దన్నారు. అనంతరం నలుగురిని అరెస్టు చేయడంతో గుడిసెవాసులు తమ నాయకులను ఎందుకు అరెస్టు చేశారని ఆందోళన నిర్వహించారు. అనంతరం రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో పేదలు వేసిన గుడిసెలను తొలగింపచేశారు. కార్యక్రమంలో సీఐ సాయిరమణ, ఎస్ఐలు సతీష్, శ్వేత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్ధికసాయం



**తరిగొప్పుల, మార్చి16 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని నర్సాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె మహాలక్ష్మి కీ.శే.సంతోష్‌ల కూతురు కుమారుడు సంతానంలో కుమార్తె పెళ్లిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉండగా వాస్విక్ ఫౌండేషన్ నిడిగొండ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.15వేలతోపాటు మండలానికి చెందిన అల్లిబిల్లి ప్రసాద్ రూ.5వేలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడేల్లి ఎనివాస్‌రెడ్డి రూ.3వేలు అందచేసి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కొమ్మూరి

**తరిగొప్పుల, మార్చి16 ప్రభాతవార్త :**

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మండలకేంద్రంతోపాటు కనీలకుంట్ల, బొంతగట్టు నాగారం, అబ్దుల్‌నాగారం గ్రామాలలో బీటీరోడ్లు సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రస్తుతం ఉన్నది ప్రజాపాలన ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, ఎస్టీసెల్ జిల్లా నాయకుడు ముడావత్ సంపత్‌నాయక్, మంద చంద్రయ్య, బృంగి శివకుమార్, ముడికె కుమార్, గోరంతల వీరన్న, ఎర్ర సిద్దులు, దామెర లూకా, థామస్, పోషయ్య, పండగ కనకయ్య, అరుణ్‌రెడ్డి, పలుచని రమేష్, కత్తుల సాయిరెడ్డి, నామ్ బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టు, రాజకీయ కుట్ర

### -నల్ల బ్యాడ్జీలతో బిఆర్ఎస్ నాయకుల నిరసన..

పరకాల, మార్చి 16,ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా పరకాల పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు నల్ల కండువాలు ధరించి బస్టాండ్ వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను కవిత అరెస్టు అక్రమమంటూ, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇది పూర్తిగా అప్రజా స్వామిక మని, రాజకీయ కుట్రలో భాగమని మండి పడ్డారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్టు చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేధిం పులకు గురి చేస్తున్నదని ధ్వజ మెత్తారు. బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసేందుకు దుర్మార్గపు చర్యలకు కేంద్రం పాల్పడుతుందని



మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూధన్ రెడ్డి అన్నారు. ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అను కూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చందు ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్రపన్ని అరెస్టు చేయించాయని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి విమర్శించారు. రాష్ట్రంలోని బిజెపి నాయకుల కనుసన్నలోనే ఈడి అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహక రించిందని పలువురు నాయకులు ఆరో పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, సీనియర్ నాయకులు బొల్లే భిక్షపతి, పంచగిరి శ్రీనివాస్, నక్క చిరంజీవి, గందె వెంకటేశ్వర్లు, బండి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## సమన్వయంతో విధులు నిర్వహించాలి

మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త



మున్సిపాలిటి సిబ్బంది సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటిలోని ఎస్సి కమ్యూనిటి హాలులో మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరకుమారి అధ్యక్షతన 2024-25సంవత్సర వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా మాజరై మాట్లాడుతూ వేసవి కాలంలో మున్సిపాలిటి ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి, నల్లా పన్నుల బకాయిలు లేకుండా వార్డుల వారిగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నూతన గృహాల నిర్మాణానికి తప్పనిసరిగా మున్సిపల్ అనుమతి పొందాలన్నారు. అక్రమంగా నూతన గృహాలు నిర్మించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమిషనర్ నాయిని వెంకటస్వామి, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్షలకు 491 మంది విద్యార్థులు

### గూడూరులోనే మూడు పరీక్షా కేంద్రాలు

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండలం నుండి 491 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందు కొరకు గూడూరు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేం ద్రాలను ఏర్పాటు చేసారు. ఈనెల 17న ఆదివారం సెలవు కావడంతో శనివారమే ఆయా పరీక్షా కేంద్రాల్లో సిట్టింగ్ అరెంజ్‌మెంట్స్ పూర్తి చేసారు. బెంచీలపై హాల్ టికెట్ నంబర్లు వేసి సిద్దం చేసారు. మండలంలో మొత్తం అన్ని యాజమాన్యాల కింద 14 ఉన్నత పాఠశాలలు ఉండగా ఆయా పాఠశాలలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులు 491 మంది వార్షిక పరీక్షలు రాయనున్నట్లు అధి కారులు తెలిపారు. ఈమేరకు శనివారం ఎమ్యీఓ ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసిన గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది, దాని పక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో 160 మంది, చంద్రుగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో 131 మంది



విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలు రాయనున్నారు. గత విద్యా సంవత్సరం వరకు మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రం నిర్వహించగా ఈ సంవత్సరం దానిని రద్దు చేసి కొత్తగా చంద్రుగూడెం గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు కేంద్రాన్ని కేటాయించారు. కాగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సాయం కోసం వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని సూచించారు.

## వ్యాక్సిన్ స్టోరేజ్ గదిని పరిశీలించి జిల్లా వైద్యాధికారిణి కళావతిబాయి

మహబూబాబాద్,మార్చి16,ప్రభాతవార్త

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతిబాయి శనివారం



జిల్లాలోని వ్యాక్సిన్ గదిని, మందులు నిల్వ ఉంచే గిడ్డంగులను, జిల్లా జనరల్ ఆసుపత్రిలోని ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెనిఫిషియర్‌లకు వ్యాక్సిన్ ఇచ్చే సమయంలో వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్స్ అయ్యేవిధంగా జాగ్రత్తగా చూడాలని కోరారు. అదేవిధంగా డిఈఐసి వచ్చే పెషంట్స్‌ను జాగ్రత్తగా చూడాలని, వారికి తగిన విధంగా వైద్యసేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వచ్చే శాంపిల్స్‌ని టిహబ్‌లో త్వరగా పరిక్షించి రిజల్ట్స్ త్వరగా పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్మద్దిన్, ఫార్మసిస్ట్ రామారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మాదన్నపేటచెరువుకు గోదావరి జలాలు

### -ఆనందం వ్యక్తం చేస్తున్న మాదన్నపేట ఆయకట్టు రైతులు

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో మండలంలోని మాదన్నపేట చెరువులోకి గోదారి జలాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం రబీ సీజన్‌లో మాదన్నపేట చెరువు ఆయకట్టు రైతులు అనుకున్న మేరకు ఎక్కువ



విస్తీర్ణంలో వరిసాగు చేశారు. కాగా గత సంవత్సరం ఆగస్టు నుంచి నేటి వరకు వర్షాలు పడకపోవడం, విపరీతమైన ఎండలు కొట్టడం వల్ల నర్సంపేట ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఈ క్రమంలో చెరువులో ఉన్న నీటి సామర్థ్యానికి రబిలో వరిపంటలు పండుతాయో లేదో అనే బెంగతో ఆయకట్టు రైతులు ఐదు రోజుల క్రితం ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసి పరిస్థితిని వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు విషయం చెప్పి నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేసి దావాదుల నుంచి రంగాయచెరువు అక్కడి నుండి మాదన్నపేటకు నీటిని రప్పించే ప్రయత్నం చేయాలని తెలుపడంతో రవీందర్‌రావు నీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, డీఈలు రాంప్రసాద్, రవిలతో పాటు అటు రంగాయచెరువు ఆయకట్టు రైతులు, మాదన్నపేట చెరువు ఆయకట్టు రైతులతో సంప్రదింపులు జరిపి దేవాదుల నుంచి పంపింగ్ ద్వారా రంగాయ చెరువుకు వస్తున్న నీటిని పరిశీలించి రంగాయ చెరువులో ఏమాత్రం నీటిమట్టం తగ్గకుండా దేవాదుల నుంచి వచ్చే నీటిని మాత్రమే తూముల ద్వారా మాదన్నపేటకు తరళిస్తామని ఒప్పించి ప్రయత్నం చేయగా నాలుగు రోజుల క్రితం రంగాయచెరువు నుంచి విడుదలైన నీరు నేడు మాదన్నపేట చెరువులోకి జారుకున్నాయి. దీంతో ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే కృషికి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువుల క్రింద వరిపంట సాగు చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మాధవరెడ్డి గోదారి జలాలు దేవాదులకు వస్తుండగా దేవాదుల నుంచి పంపింగ్ ద్వారా పాఖాలకు రంగాయచెరువలకు రప్పించేందుకు జనవరి నెలలోనే నీటిపారుదల శాఖా అధికారులకు ఆదేశాలు జారీ చేయగా అప్పటి నుండే నీటిని రప్పించేందుకు ప్రయత్నాలు చేపట్టామన్నారు. మాదన్నపేట ఆయకుట్ట రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఐదు రోజుల నుంచి నీటి తరళింపును చేపట్టిన ప్రయత్నాలు నేడు సఫలమయ్యాయని, ఎట్టకేలకు రంగాయ చెరువు నుంచి మాదన్నపేట చెరువులోకి నీరు ప్రవహిస్తుందన్నారు. రైతులందరికి సమాన స్థాయిలో నీరందించాలనే లక్ష్యంతో ఎవరికి ఇబ్బంది కలగకుండా ఆయా చెరువుల్లో ఉన్న నీటి మట్టాలను తగ్గించకుండా పంపింగ్ ద్వారా వస్తున్న నీటిని చెరువుల్లోకి రప్పిస్తున్నామని ఏప్రిల్ మాసం వరకు చెరువుల్లో సమృద్ధిగా నీరు ఉంటేటట్లు చూస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ వరిపంటకు నీటిని పారించు కోవచ్చని తెలిపారు.



## అంబేద్కర్ కూడలీలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

### - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

### - ఠాణాకు తరలించిన పోలీసులు

భూపాలపల్లి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలీలో శనివారంబీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను వ్యతిరేఖిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొనగా.. అంబేద్కర్ కూడలీలో ప్రధాన రహదారిపై బైఠాయించి మోదీకి, బీజేపీకి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు ధర్నా చేపట్టడంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్‌లు తమ సిబ్బందితో అంబేద్కర్ కూడలీకి చేరుకొని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో పాటు బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకొని ఠాణాకు తర లించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, పలువురు కౌన్సి లర్లు పాల్గొన్నారు.



# సర్వర్ సంకల్పంతో లక్ష్మీదేవిపేటలో మజీదు నిర్మాణం

**సర్వర్ అహ్మద్ పట్టుదలతో ముస్లింలకు సౌకర్యం**

**ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడు తాను అండగా ఉంటా**

**కృషి, పట్టుదల కలిగిన మహోన్నత వ్యక్తి ఎండీ.సర్వర్**

**లక్ష్మీదేవిపేట గ్రామంలో మజీదు ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

*ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో నూతనంగా సుమారు రూ. 15 లక్షలతో మదీనా మజీదును, మదరస పనులు పూర్తికాగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లక్ష్మీదేవిపేట గ్రామంతో పాటు, సీతారాంపూర్, నల్లగుంట, బూర్గుపేట గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు మజీదు సౌకర్యం లేక పాలంపేట, వెంకటాపూర్ గ్రామాలకు వెళ్లి ప్రార్ధనలు చేసుకోవాల్సి వచ్చేది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ ముస్లింలకు మజీదు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. గ్రామానికి చెందిన తక్కళ్లిపల్లి శ్రీనివాస్ రావు తన తల్లిదండ్రుల స్మారకార్ధం మజీదు, ఖబరస్తాన్‌కు 20 గుంటల భూమిని ఇచ్చారు. దీనికి తోడుగా ఓ దాత సహకారంతో రూ. 12 లక్షలతో మజీదు, మదరస మొలిసాబ్, మత గురువు మరుగుదొడ్ల వజుఖానా నిర్మాణం చేశారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన వాటిని గ్రామస్థులు, స్నేహితుల సహ కారంతో వాటిని అదిగమించి మజీదు నిర్మాణాన్ని పూర్త చేసి మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వ హించారు. 2022 వ సంవత్సరంలో మదీనా మజీదు కమిటీ రిజిస్ట్రేషన్ చేయించి మజీదు నిర్మాణం చేపట్టారు. మజీదు ఆవరణలో తన సొంత ఖర్చులతో సుమారు 200 ట్రిప్పుల మట్టి పోయించి చదును చేయించారు. మజీదు నిర్మాణం చేసుకున్న క్రమంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం మత గురువుల సమక్షంలో మంత్రి



చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ముస్లిం సోదరులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, మజీదు చుట్టూ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. మజీదు నిర్మాణంలో సర్వర్ అన్న కృషి ఎంతగానో ఉందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యా యుడిగా, సామాజిక కార్యకర్తగా, ముస్టిం మైనార్టీ నాయకుడిగా సర్వర్ చేసిన సేవలు ప్రజలు మరువ లేరని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు, గ్రామస్థులు, మైనార్టీ నాయకులు మహ్మద్ సాదిక్, సయ్యద్ ఖాసిం, మహ్మద్ మక్బూల్ పాషా, పఠాన్ ఖాన్ హుస్సేన్, హుస్సేన్, మత గురువు నూరిష్, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

*వరంగల్ కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త :*

ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహనపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్ఓ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలుసూచనలు చేవారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24గంటలల్లో బల్దియా పరిధిలోని నియోజకవర్గాల పరిధిలోగల



ప్రభుత్వ విశ్రాంతి గృహాలు, పాఠశాలలు, విద్యాసంస్థలపైన ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, పెయింటింగ్‌లు వెంటనే తొలగించాలని, పరకాల నియోజకవరానగనికి చెందిన మూడు డివిజన్‌లు, వర్ధన్నపేటకు చెందిన 13డివిజన్‌లు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలో మొత్తం డివిజన్‌లు బల్దియా పరిధిలోకి వసానతయని, కోడ్ అమలులోకి వచ్చిన 48గంటల్లో పబ్లిక్ స్థలాలు, పార్క్‌లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యాధికారి, శానిటరీ సూపర్‌వైజర్లు సమన్వయం చేసుకుంటు రాతలు తొలగించేలా చూడాలని 72గం. పబ్లిక్ స్థలాల్లో రాజకీయ పార్టీలక చెందిన సమాచారం తొలగించాలన్నారు. అదేవిధంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎంహెచ్ఓ డా.రాజేష్, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, డీఎఫ్ఓ శంకర్‌లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీసీపీ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# భద్రకాళి మాడవీధుల నిర్మాణానికి శంకుస్థాపన

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 16 ప్రభాతవార్త*

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రకాళీ మాఢవీధుల నిర్మాణం పని ఎట్టకేలకు శనివారం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ శేషుభారతి ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పండితులు సూచించిన మేరకు మాఢవీధుల నిర్మాణ పనులను ప్రారంభించారు. శనివారం భద్రకాళి ఆలయ నిర్మాణంకోసం గణపతి పూజాది కార్యక్రమాలు నిర్వహించి పిమ్మట శిలాన్యాసం జరిపి పని ప్రారంభించారు. గత మూడురోజుల క్రితం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చొరవతో హైదరాబాద్ సచివాలయంలో దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క, దేవాదాయ శాఖ కమిషనర్ పలు శాఖల ముఖ్యకార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయబడినమేరకు మాఢవీధుల నిర్మాణానికి ఉన్న చిక్కులు అన్ని తొలగి పోయాయి. వెంటనే పని ప్రారంభించాల్సిందిగా కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో నిర్మాణం పనులు ప్రారంభించారు. కాగా, నిర్మాణం పనులు మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించాల్సి ఉండగా ఎన్నికల నోటిఫికేషన్



వస్తే పని ప్రారంభం ఆలస్యం అవుతుందన్న తరుణంలో అధికారులచే పనుల ప్రారంభించాలని ఆదేశించడంతోనే అధికారులు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ల బదిలీలు

*పోచమ్మ మైదాన్, మార్చి 16, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ల బదిలీలు జరిగినట్టు సమాచారం. వరంగల్ నగర మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాస్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. సిరిసిల్లలో విధులు నిర్వహిస్తున్న శోభన్‌బాబు, కొత్తగూడెంలో విధులు నిర్వహిస్తున్న జయపాల్ రెడ్డి వరంగల్‌కు బదిలీ అయినట్టు విశ్వసనీయ సమాచారం,వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 13 మంది ఎంవిఐలకు స్థాన చలనం జరిగినట్టు సమాచారం.



**వరంగల్ వార్త**

## బల్దియా కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు

*పోచమ్మ మైదాన్, మార్చి 16, ప్రభాతవార్త*



వరంగల్ మహానగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి వీరు శనివారం వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను వారి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం డివిజన్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులు మంచినీటి సమస్యల గురించి వారికి వివరించి డివిజన్‌లో అభివృద్ధికి కృషి చేయాలని కార్పొరేటర్లు కమిషనర్‌ను కోరారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి అందరి సహకారంతో నగర అభివృద్ధి కోసం తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అధికారులు ఆదుకొని న్యాయం చేయాలి

**ఇంట్లో నుంచి కోడలు వెళ్లగొట్టింది..!**

**- గత్యంతరం లేక ఆలయంలో ఉంటున్నాం**

**- విలేఖరుల ఎదుట వృద్ధ దంపతులు పెండ్యాల రాజన్న-శ్రీదేవి ఆవేదన**

*భూపాలపల్లి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త:*

కొడుకుతో గొడవ పెట్టుకొని రెండేళ్లు అవుతున్న తమ కోడలు 20 రోజుల కిందట వచ్చి తమను కొట్టి ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందని భూపాలపల్లి పట్టణం మంజూర్‌నగర్ బీసీ కాలనీకి చెందిన పెండ్యాల రాజన్న-శ్రీదేవి వృద్ధదంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తన కుమారుడు పెండ్యాల నరేన్‌కు 2020లో వివాహమై ఒక కుమారుడు ఉన్నాడన్నారు. ఈ క్రమంలో రెండేళ్ల కిందట వారి కుటుంబంలో తలెత్తిన కలహాలతో గొడవలు జరిగి ఇరువురు వేరువేరుగా ఉంటున్నారన్నారు. తన కుమారుడు ఏటూర్‌నాగారంలో కార్యదర్శిగా పని చేస్తుండగా.. తాము బీసీ కాలనీలో ఉంటూ కూలీనాలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే, గత 20 రోజుల కిందట తమ కోడలు లక్ష్మీప్రసన్న వచ్చి ఇంట్లో గొడవ చేసి తమను బయటకు నెట్టేసిందని వాపోయారు. ఇంట్లోకి రానివ్వకుండా బయట గేటుకు లోపలి నుంచి తాళం పెట్టుకుంటుందన్నారు. దీంతో దిక్కుతోచన స్థితిలో ఆలయంలో తాము తలదాచుకుంటున్నట్లు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, తన కొడుకుతో గొడవలు జరగడంతో కోర్టును ఆశ్రయించగా కోర్టు విడాకులకు సంబంధించిన నోటీసు జారీ చేసిందని, అయినప్పటికి వృద్ధ దంపతలైన తమను కనీసం కనికరం లేకుండా ఇంట్లో నుంచి గెంటేసి తాను ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆలోచించి తాము తమ ఇంట్లోకి వెళ్లేలా తమకు న్యాయం చేయాలంటూ వారు వేడుకున్నారు.






## సీఎం రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం



**జనగామ టౌన్, మార్చి16 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు జనగామ జిల్లా పద్మశాలి సెల్ అధ్యక్షులు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మొదటిసారిగా పద్మశాలీల అభివృద్ధికోసం పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90రోజుల్లోనే పద్మశాలీలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపడంకోసం, తమ జీవితాల్లో మార్పుకోసం మా పద్మశాలీలు ఎదుగుదల కోసం ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను జనగామ జిల్లా పద్మశాలీ కుటుంబ సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్దన్, కాముని శ్రీనివాస్, దోర్నాల కుమార్, సహాయ కార్యదర్శులు మాదాసు ఎల్లయ్య, నల్ల అంజనేయులు, మాజీ పోపా అధ్యక్షులు భోగ రాందయాకర్, మచ్చ బాలనర్సయ్య, గుమ్మడవెల్లి సత్యనారాయణ, బింగి యాదగిరి, కాముని శ్రీనివాస్, చింతకింది నరేష్, సక్కుబాయి, వేణుమాధవ్, రాము, హరీష్, సిద్దులు, రామస్వామి, రాజమౌళి, సోమేశ్వర్ పాల్గొన్నారు.

## పాలకుర్తిలో మిన్నంటిన నిరసనలు




**పాలకుర్తి, మార్చి16 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరనసగా పాలకుర్తిలోని రాజీవ్‌చౌరస్తావద్ద నల్ల జెండాలతో బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా నల్లజెండాలు చేతపట్టి, ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని నమ్మకం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాలకుర్తి మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదర్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడినడ, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కెమిస్ట్రి డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా చిటుకుల అశోక్

**లింగాలఘణపురం, మార్చి16 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషనన జిల్లా సెక్రటరీ దేవరాజు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గంలో నూతన అధ్యక్షుడుగా చిటుకుల అశోక్, కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్ చరణ్, కోశాధికారిగా టి.బాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రాలు, తేదీలు సమయం తదితర వివరాలను వివరించారు.

**- పరీక్షా కేంద్రాలు..:**

జిల్లాలో 41పరీక్షా కేంద్రాలు అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులకోసం ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో జనగామ నియోజకవర్గ పరిధిలో 15కేంద్రాలు, పాలకుర్తి నియోజకవర్గ రపిధిలో 9కేంద్రాలు, స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలో 17కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాలలో మొత్తం 6698మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇందులో 3138మంది బాలురు, 3560మంది బాలికలు ఉన్నారు.

**-పరీక్ష తేదీలు..సమయం..:**

ఈనెల 18నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్ష ఉంటుందని, ఐతే కంపోసిట్ కోర్సులు పరీక్షల సమయం పార్ట్-1 ఉదయం 9.30గంటల నుంచి 11.30గంటల వరకు (రెండుగంటలు) ఇందులో చివరి 30నిమిషాలు పార్ట్-బి రాయాల్సి ఉంటుందని, అలాగే 11.30గంటల నుంచి 11.50గంటల వరకు పార్ట్-1 సమాధాన పత్రాలు విద్యార్థుల నుంచి తీసుకుని పార్ట్-2 ప్రశ్నపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్ట్-2 పేపర్ 11.50నుంచి 12.50వరకు (ఒక గంట) రాయాల్సి ఉంటుందని, అలాగే 26వ తేదీన జరిగే సైన్స్-భౌతికరసాయన శాస్త్రం పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 11గంటల వరకు, 28వ తేదీన జరిగే జీవశాస్త్రం పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 11వరకు రాయాల్సి ఉంటుందని తెలిపారు.

**పరీక్ష సిబ్బంది నియామకం..:**

41కేంద్రాలలో జరిగే ఈ పరీక్షలకు 41మంది చీఫ్ సూపరింటెండెంట్, 42మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 41మంది సిట్టింగ్ స్క్వాడ్, 2-ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు, 397మంది ఇన్విజిలేటర్లు, 82మంది అటెండర్లు, 82మంది వాటర్‌మెన్‌లు, ప్రతీ పరీక్ష కేంద్రాలలో వైద్యసిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

**- జిరాక్స్ కేంద్రాల మూసివేత..:**

పరీక్ష జరిగే సమయంలో పరీక్షాకేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రంలో మొబైల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని సిబ్బంది ఆదేశించినట్లు తెలిపారు.

**- పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు..:**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 144సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా టీఎస్ఆర్‌టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్‌టీసీ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**- సీసీకెమెరాల ఏర్పాటు..:**

ఈసారి అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీకెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాలను తెరిచేలా ఆదేశించామని, పరీక్ష పూర్తయిన తరువాత పేపర్లను ప్యాకింగ్ చేసి పోస్టాఫీస్‌లో భద్రపరిచేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**- పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలు..:**

పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు సౌకర్యం, అలాగే వేసవి దృష్ట్యా వైద్యసిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్‌ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

**-కంట్రోల్‌రూమ్ ఏర్పాటు..:**

జిల్లాకేంద్రంలో సందేహాల నివృత్తికోసం కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు సందేహాలు ఉంటే కంట్రోల్ రూం నెంబర్ 6304062768కి కాల్‌చేసి నివృత్తి చేసుకోగలరని తెలిపారు.

**- ప్రథమస్థానం లక్ష్యంగా..:**

ఈసారి జనగామ జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించాలనే లక్ష్యంగా విద్యార్థిని విద్యార్థులకు నవంబరు 1వ తేదీ నుంచి ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ ప్రత్యేక తరగతుల సమయంలో వారికి పోషక విలువలు కలిగిన స్నాక్స్ కూడా అందించడం జరిగిందని, అలాగే రెండుసార్లు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించి అందులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

**- ప్రశాంతంగా పరీక్షలు రాయాలి..:**

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని, పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, పరీక్షల విషయంలో తల్లిదండ్రులు పిల్లలను భయాందోళనకు గురిచేయకుండా వారిని మానసికంగా సిద్దం చేసి కేంద్రానికి పంపించాలని సూచిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు.

## కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, మార్చి16 ప్రభాతవార్త :**

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. త్వరలోజరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్‌లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా పనిచేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఉన్నారు.



## అంగన్‌వాడీల ద్వారానే పోషకాహారం

**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు,గర్భిణీలకు బాలింతలకు, కిశోరబాలికలకు పోషకాహారం అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మనోరమ, కవిత అన్నారు. శనివారం సాల్వాపూర్, లింగంపల్లి, వీఎస్ఆర్‌నగర్‌లో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోషకాహారంపై తల్లులకు క్షుణ్ణంగా వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల్లో మంచి పోషకాలు ఉంటాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలను వివరించారు. ప్రతీ ఒక్కరూ ప్రీస్కూల్‌ను వినియోగించుకోవాలన్నారు. కేంద్రానికి వచ్చే వారికి ఆరోగ్యలక్ష్మి పథకం వర్తింప చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, సిద్దమ్మ, హెచ్‌ఎం జీవన్‌రెడ్డి, ఏఎన్ఎం స్వాతి, ఆశ రేణుక, ఆయాలు అండాలు, శోభారాణి, లింగంపల్లిలో టీచర్లు కమల, రాములమ్మ, ఆశలత, ఏఎన్ఎం జ్యోతి, వీఆర్ఎస్ఆర్ నగర్‌లో టీచర్ హాజీరా పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ గీతామందిరంలో ద్విశతాబ్ధి వార్షికోత్సవం

**తరిగొప్పుల, మార్చి16 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణ గీతామందిరంలో వింశతి 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గత మూడురోజులుగా విష్ణు సహస్రనామాలు భగవద్గీత పారాయణాలు, కుంకుమపూజలు సామూహిక సుదర్శన హోమం మొదలగు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి శ్రీకృష్ణ భగవానుడి సేవలో పాల్గొని స్వామివారి దీవెనెలు అందుకున్నారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ గీతామందిర భక్త కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసిస్తూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగ్గుమన్నారు. లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను టాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారుల అక్రమ అరెస్టును నిరసిస్తూ నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశిస్తూ నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు నమాల సత్య నారాయణ మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు జాతీయ పార్టీల లోపాయికారి ఒప్పందం మేరకు అధికార పార్టీలకు చెంచాలుగా ఉన్న ఈడీ అధికారులు లీగల్ ప్రొసీజర్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాన్సిల్ వారెంట్ లేకుండా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు. దీన్ని రాజకీయ దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. వెంటనే కవితనీ విడుదల చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కోమండ్ల జయగోపాల్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ దేవోజు తిరుమల సదానందం, బాణాల ఇందిరా రాంబాబు, నాగిశెట్టి పద్మప్రసాద్, రామ సహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, మాదన్నపేట మాజీ సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, నర్సంపేట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహా రాములు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు రావుల సతీష్, బిరం నాగిరెడ్డి, మద్దెల సాంబయ్య గౌడ్, పెండ్యాల యాదగిరి, సంపంగి సాలయ్య, పోతరాజు బాబు, పైసా ప్రవీణ్, ఎండీ ఇర్ఫాన్, దండిగా రమేష్, పెరుమాండ్ల ప్రభాకర్, చిన్నపెల్లి నర్సింహం, అలకుంట మురళీ, నల్ల రవీందర్, మహిళ నాయకురాలు వాసం కరుణ, ఉమరాణి, బిఆర్ఎస్‌వి అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

భారత జాగృతి అధ్యక్షురాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని గిర్నిబావిలో శనివారం నల్లబ్యాడ్జీలతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించి గంటసేపు రాస్తారోకో చేశారు. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. ఐటిఈడీ, సీబీఐ లాంటి కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అనిచివేసేందుకు మోడి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. అక్రమ కేసులను ఎత్తివేసేంత వరకు బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేస్తుందన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ పరమేష్ చొరవతో రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, ఎంపిటిసిలు పిండికుమారస్వామి, మోర్తాల రాజు, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, సింగతి రాజన్న, సింగతి కార్తిక్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, పొగాకు బాలకృష్ణ, నగేష్, మోడెం రాజమౌళి, నూతనకంటి శ్రీనివాస్, యాదగిరి సుధాకర్, రామగిరి రాజు, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, సింగతి అనిల్, లాండె రమేష్, మోహన్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, నల్లబెల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల ముందు భారత రాష్ట్ర సమితిని మానసికంగా దెబ్బ తీయాలనే ఆలోచనతో రాజకీయ కుట్రలో భాగంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయంలో ఎమ్మెల్సీ కవితని అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్యగా పేర్కొంటూ, రాజకీయ కుట్రలో భాగంగా కవిత అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఉదయం నల్లబెల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ, ఆకుల సమ్మరావు, బొట్ల పవన్, బట్టు సాంబయ్య, బొట్ల శ్రీను, కస్తూరి రవి, గుమ్మడి వేణు, నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, కందికొండ రాములు, కారికూరి శ్రీనివాస్, పిండికుమారస్వామి, ముత్యాల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు నన్నె బోయిన రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ఖానాపురం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ధర్మాను ఉద్దేశించి ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పీటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని రెండు జాతీయ పార్టీ లోపాయికారి ఒప్పందం మేరకు అధికార పార్టీలకు చందాలుగా ఉన్న ఈడీ అధికారులు లీగల్ ప్రొసీజర్‌ను పరిగణలోకి తీసుకోకుండా ట్రిన్సిట్ వారెంట్ లేకుండా అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సొసైటి డైరెక్టర్లు సొంటి లక్ష్మణ్, మేకల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజహార్, మహిళా అధ్యక్షురాలు కుందనపల్లి శైలజ, కార్మిక విభాగం అధ్యక్షులు అల్లావుద్దీన్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, యాకుబ్‌పాషా, పైండ్ల యాదగిరి, జాటోతు రమేష్‌పార్టీ నాయకులు మౌలానా తక్కలపల్లి బాబురావు, పోతురాజు, కట్టయ్యరెడ్డి, నాగార్జునరెడ్డి, బోడపూలునాయక్ తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉప్పరపల్లి పాఠశాలలో వైద్య శిబిరం

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య(ఆర్‌బిఎస్‌కె) కార్యక్రమం ద్వారా ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత వైద్య శిబరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె నర్సంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరిశీలన చేసి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత మాట్లాడుతూ ఆర్‌బిఎస్‌కె ద్వారా 6 నుండి 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని ఏ సమస్యకైనా వైద్యం అందిస్తామని తెలుపుతూ సమస్య తీవ్ర తరం అయితే వరంగల్ ఎంజీఎంకి ఉన్నత వైద్య పరీక్షల కోసం పంపుతామని తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయ, ఏఎన్ఎం ఎండి.జులేఖ, ఉప్పరపల్లి ఆశా కార్యకర్తలు హేమలత, డి.రాజమణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటు

నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడి తన పని తాను చేస్తుందని బీజెవైఎం నాయకులు సుధాగాని ప్రమోద్‌గౌడ్ అన్నారు. కవితను బిజెపి అరెస్టు చేయలేదని ఆమె చేసిన నేరానికి ఆమెను ఈడీ అదుపులోకి తీసుకుందని అన్నారు. ఇన్నాళ్లు ఈడికి సహకరించినందుకే ఈడీ కవిత వాళ్ల ఇంటికి వెళ్లి అరెస్టు చేసిందని బిజెపి కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం మోడికి బిజెపి పార్టీకి సంబంధం లేదు. దర్యాప్తు సంస్థలు తమ పని తాము చేసుకుంటూ పోతాయని హితువు పలికారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటు అని ఎమ్మెల్సీ కవిత నేరం చేయనప్పుడు భయం ఎందుకని ప్రశ్నించారు. ఇకనైనా మోడిపై బిజెపిపై బిఆర్ఎస్ నాయకులు బురద చల్లడం మానుకోవాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు ఖాయమని ప్రమోద్‌గౌడ్ అన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



నెక్కొండ మండలం గుండ్రపల్లి, ముదిగొండ, చిన్న కోర్పోల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎస్‌డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తటిపర్తి నాగేంద్రమ్మ, కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రావుల మహిపాల్ రెడ్డి, బొల్ల శివకుమార్, కనపర్తి రమేసన, దొంగల వేణు, బాలరాజు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షం ఎప్పుడు

**-పట్టించుకోని పాలకులు**

**-ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**-ఏళ్ల తరబడి నెరవేరని కళ**

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రతిష్టాత్మకంగా అన్ని చోట్ల పక్కా రహదారులను నిర్మించే ప్రక్రియ చేపట్టినప్పటికి కొంత మంది అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు పక్కారహదారులకు నోచుకోకుండా అద్వానంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన మండలంలోని మైసంపల్లి శివారు నుండి ఆత్మకూరు మండలం నీరుకుల్ల వెళ్లే ప్రధాన రహదారి నాటి కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిందని ఇక్కడి ప్రజలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ రహదారి వెంట వెళ్లడానికి ఇరు గ్రామాలు పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మైసంపల్లి సమీపంలోని రెండు చోట్ల చిన్నపాటి వంతెనను నిర్మించాల్సి ఉండగా మరోచోట లోలెవల్ కాజ్వే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాంతం నర్సంపేట నియోజకవర్గంలో ఉండగా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం, నీరుకుల్ల సమీపంలోని గతంలో ఉన్న వాగుపై భారీ వంతెన నిర్మించారు. నియోజకవర్గ పరిధిలోని వంతెనలు నిర్మించక పోవడంతో ఈ రహదారి గుంతలు బురదమయంగా మారి తరుచు ఈ దారి వెంట నడువటానికి వీలు లేకుండా ఉండటంతో పాటు వాహనాలు వెళ్లాలంటే నరకయాతన పడాల్సిందే అని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై సంబంధిత అధికారులు పాలకులు, దృష్టి పెట్టకపోవడంతో ఏళ్లు గడిచినా రహదారి అవుతుందనే కళ నెరవేరడం లేదని వారు వాపోతున్నారు. ఈ రహదారి పక్కా రహదారిగా మారి ప్రజల సౌకర్యం తీరేదెప్పుడు దీనికి మోక్షం ఎప్పుడు అని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారి సమస్యపై దృష్టి పెట్టి పక్కా రహదారి ఏర్పాటు చేయడంతో పాటు అవసరం ఉన్నచోట వంతెన నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



జయశంకర్ వార్త

# అరెస్ట్‌లు, బెదిరింపులు మాకు కొత్తేమీ కాదు

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

## మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)

కోర్టులో విచారణ జరుగుతున్న నేపధ్యంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎంఎల్‌సి కవితను అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎంఎల్‌సి కవిత అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం అంబేద్కర్ సెంటర్‌లో చేపట్టిన ధర్నాలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో బీజేపీ కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని, అరెస్ట్‌లు, బెదిరింపులు మాకు కొత్త కాదని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న క్రమంలో ఈ అరెస్ట్ చేయటం సరికాదన్నారు. కవిత అరెస్ట్ వెనుక బడే బాయ్, చోట బాయ్ హస్తం ఉందని, టిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్ కుటుంబానికి అరెస్ట్‌లు కొత్తేమి కాదన్నారు. కరువు, కాటకాలతో రాష్ట్రంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో మహిళపై రాజకీయం చేయటం సరైందికాదన్నారు. కేసిఆర్‌ను ఎదుర్కోలేక రెండు జాతీయ పార్టీలు కలిసి ఒక ఆడబిడ్డపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ కనుసన్నలతో రాష్ట్రంలో పోలీస్ శాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని అన్నారు. ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసులు మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణా రెడ్డితో పాటు ఇతర నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కటకం జనార్ధన్, పైడిపల్లి రమేష్, రాజిరెడ్డి, మాడ హరీష్‌రెడ్డి, వెన్నంపల్లి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు మేకల రజిత, ముంజంపల్లి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అధికారులు

కాటారం, మార్చి 16, (ప్రభాతవార్త)



కమలాపురంలో జరిగిన ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రవళి వివాహ వేడుకల్లో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, పర్వతగిరి ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఉపాధి ఏపిఓ నేరడ వెంకన్న, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది విద్యానాథ్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా నిట్ ప్రొఫెసర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ స్త్రీ భాగస్వామ్యం లేకుండా శ్రమ లేకుండా సమాజాలు లేవని, స్వాభిమానం స్టేటస్ అయ్యే రోజే అసలైన మహిళా సాధికారత అని అన్నారు. ధిక్కారం లేకుండా బానిసలుగా ఆర్థిక స్వావలంబన ఉన్నప్పటికి చాలా మంది మౌనంగా ఉంటున్నారన్నారు. అన్ని రంగాల్లో ఎదుగుతూ కూడా రాజీ పడే పరిస్థితి ఎక్కువ అన్నారు. అందివచ్చిన అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, టి రమ, అధ్యక్షులు ఎన్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్, రామకృష్ణ, రామయ్య, కుమారస్వామి, వీరన్న, శ్రీధర్, సురేందర్, రవి, సదాశివుడు, గ్లోరిరాణి, సంపత్, బందు సాయిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి

చిట్యాల, మార్చి 16, (ప్రభాతవార్త)

సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ ఉండగా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యమని, ఈడీ కేసును వాపస్ తీసుకుని, కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నిరసనలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల ఉపాధ్యక్షుడు గుర్రపు తిరుపతి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు దామెర రాజు, చిలుముల రమణాచారి, ల్యాండే శంకర్ రావు, దొడ్డే శంకర్, చర్ల చందు, రాజేందర్, మహిళా నాయకురాలు శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -మండల విద్యాధికారి రఘుపతి

చిట్యాల, మార్చి 16, (ప్రభాతవార్త)



రేపటి నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ కొడపాక రఘుపతి తెలిపారు. మండలకేంద్రంలోని హైస్కూల్, సాంఘీక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈమేరకు శనివారం పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించి కేంద్రాలలో వసతులపై అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా 338మంది పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలలోని సెంటర్లో 158మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల సెంటర్లో 180మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతారని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీటి వసతితో పాటు, వైద్య శిభిరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

చిట్యాల, మార్చి 16, (ప్రభాతవార్త)



మండలంలోని గోపాలపురంలోని గౌడ కులస్థుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి శనివారం గ్రామస్తులు ఘనంగా భూమి పూజ చేశారు. చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కుల సంఘ పెద్దలు బత్తిని నారాయణ, పలి కిరణ్ గౌడ్‌లు టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కోరినట్లు తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం రూ.12లక్షలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు. ఈమేరకు భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే జిఎస్ఆర్‌కు గౌడ కులస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ కులస్థులు అశోక్, వెంకటేశ్వర్లు, శంకర్, రాజు, సురేష్, సుధాకర్, సదయ్య, నరేష్, సదయ్య పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

భూపాలపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లను గుర్తించి ప్రభుత్వం ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయటం పట్ల స్వాగతిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ అంశం కూడా పరిష్కరించాలని ఎన్నికల హామీలో కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని బీసీ డి నుండి బీసీ ఏకు మార్చాలని ముదిరాజ్‌ల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో అత్యధిక జనాబా కలిగిన ముదిరాజ్‌ల సమస్యలను కాంగ్రేస్ ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.

## పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

భూపాలపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)



పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ తెలంగాణ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికులను కలిసి వారితో మాట్లాడారు. పారిశుధ్య పనులను చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రతి నెల జీతం చెల్లించాలని, వేతనాలు సకాలంలో రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి నెల వేతనాలను చెల్లించటంతో పాటు పర్మినెంట్ చేయాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలని కోరారు. నాయకులు నేరేళ్ల భాస్కర్, దొగ్గల రాజ్‌కుమార్, పసుల పక్షయ్య, మారేపల్లి భూమయ్య, ఎడ్ల నరసయ్య, మోర వెంకటయ్య, సదల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ

భూపాలపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా యూపీఎస్‌సీ 2025 పరీక్షల కోసం 2024=25 విద్యా సంవత్సరంలో మైనార్టీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ నిర్వహించటం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టి శైలజ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరికి ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపాదికన ఉంటుందని అన్నారు. దరఖాస్తులు ఏప్రిల్ 12లోపు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న జిల్లా కేంద్రాల్లో నిర్వహించటం జరుగుతుందన్నారు.

# రాజీ మార్గమే రాజా మార్గం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్**

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త

రాజీ మార్గమే రాజా మార్గం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ విజ్ఞాన సదన్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడగలిగే క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటారు వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్‌బౌన్స్, చిట్‌ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, దొంగతనాలు తదితర కేసులను ఇరుపక్షాల కక్షిదారుల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ న్యాయవాదులతో నేరుగా కోర్టులో హాజరై తమ కేసులను పరిష్కరించుకోవాలని, జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## వీరభద్రస్వామికి పుష్పాలంకరణ వేడుక

కురవి,మార్చి16,(ప్రభాతవార్త



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారికి శనివారం పుష్పాలంకరణ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేక గదిలో ఉంచి పుష్పాలంకరణ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు, మహిళలకు పండ్లు, జాకెట్ ముక్కలు పంపిణీ చేశారు. ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, అఖిలాష్, విజయ్‌కుమార్, పుణ్యమూర్తి, రవితేజ, శివుడు, ఈవో సత్యనారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్న గణేష్, జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీరభద్రం, నాగేశ్వర్‌రావు, అవిరె మోహన్‌రావు, వీరన్న, ఆనందం, బాదె వీరభద్రం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలనలో పెట్టుకున్న ధరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. శనివారం సిపియం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రజలు అట్టి పథకాలకు ధరఖాస్తు చేసుకొని మూడు నెలలు కావోస్తున్నా నేటికి 75శాతం ప్రజలకు ఆ పథకాలు రాకపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. వెంటనే ఆన్‌లైన్ సెంటర్లను అధికంగా పెట్టి ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, రాజేష్‌కుమార్, ఐలయ్య, భద్రాజి, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న బిజెపి పార్లమెంట్ అభ్యర్థి

కురవి,మార్చి16,(ప్రభాతవార్త



మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాంనాయక్ శనివారం భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వై.వి రావు, వెంకట్‌నారాయణరెడ్డి, వద్దిరాజు రాంచందర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొనతం పెంటయ్య, శ్రీరామోజు నాగరాజు, గుగులోతు రాంబాబు, వల్లభ వెంకటేశ్వర్లు, చెల్పూరు వెంకన్న, బద్రిగౌడ్, కె.సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కోడి రామకృష్ణ, శంకర్‌రావు, వెంకన్న, కృష్ణ, దిలీప్ తదితరులు ఉన్నారు.

## కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి16,(ప్రభాతవార్త



తెలంగాణ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను యూనియన్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు పూసపాటి నాగముని, గోపు లక్ష్మీకాంతన ఆధ్వర్యంలో ఆర్డీవో అలివేలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్‌నాయక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నీలం రమేష్, ఉపాధ్యక్షులు ఎండి రఫి, హరినాయక్, రోహిత్, రవీందర్, భాస్కర్, రమేష్, అనిల్‌కుమార్, కౌసల్య, శ్రీనివాస్, వీరన్న, దస్తగిరి, సునిల్‌కుమార్, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో పదొవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుడ్‌హెల్త్ ఆర్గనైజేషన్ ఫౌండర్, చైర్మన్ లావుడ్య రాము నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్.ఎం భవాని చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామునాయక్ మాట్లాడుతూ గుడ్‌హెల్త్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పత్తిపాక సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్‌కు అంతరాయం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి16,(ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాక సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తబజార్‌లో మరామత్తు పనుల నేపథ్యంలో నేడు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఎఈ నవ్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ప్రజలు గమనించి ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## రైతుబంధు నిధులు విడుదల చేయాలి

మరిపెడ,మార్చి16,(ప్రభాతవార్త



రబీ సీజన్ ప్రారంభమై నేటికి మూడు నెలలు కావోస్తున్నా రైతుబంధు విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బ్యాంకర్లు నూతన రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలలో ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, బానోత్ లింగయ్య, లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త

జిల్లా ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో 2024డైరీని జిల్లా వైద్యశాఖ అధికారిణి కళావతి బాయి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ అంబరీష, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షుడు కొప్పు ప్రసాద్, జిల్లా సంఘం కన్వీనర్ రాధాకుమారి, సంఘం సభ్యులు రవీందర్, గణేష్, మంగమ్మ, లోక్యానాయక్, ఫైముద్దిన్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# పోలీసుల వాహన తనిఖీ,ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు, మార్చి 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడు తూ...వాహనదారులు విధిగా వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు తనవద్ద ఉంచుకోవాలని,తనిఖీ సమయం తప్పని సరి డ్రైవింగ్ లైసెన్సు కల్గిన ఉండాలన్నారు.పరిమితికి మంచి ప్రయాణీకులను తరలించొద్దని,అతివేగం మంచిది కాదని వాహన ఛోదకులకు సూచించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం రోడ్డుకు చుట్టు ఉన్న టీస్టాల్,పాన్‌షాప్,కిరాణం షాపుల వద్దకు వచ్చిన వాహనచోదకులు రోడ్డుపైకి వాహనాలను పార్కింగ్ చేయడంతో మూలమలుపులో పెద్దవాహనాలు తిరగడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రోడ్డుపై వచ్చే విదంగా వాహానాలు నిలుపుకోరాదని




హెచ్చరించారు.రోడ్డుపైకి వాహానాలు నిలిపినవో వాహనదారులతోపాటు సంబందిత షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోనున్నట్లు షాపుల నిర్వాహకులకు తెలిపినట్లు తెలిపారు.

## బిజెపి మండలశాఖ అధ్యక్షులుగా భవాని ప్రసాద్

నెల్లికుదురు,మార్చి 16, ప్రభాతవార్త

నెల్లికుదురు బిజేపి మండల శాఖ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన వద్ది భవాని ప్రసాద్‌ను నియామకం చేసినట్లు బిజేపి పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర్‌రావు ఒ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన భవాని ప్రసాద్ మాట్లాడుతూ....రాబోవు పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో మండలంలో బిజేపి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.పార్టీలో ఓ క్రియాశీలంగా విధులు నిర్వర్తిస్తున్న తనను గుర్తించి మండల పార్టీ అధ్యక్షునిగా నియామకం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.తనకు ఈ అవకాశం రావడానికి సహకరించిన రాష్ట్ర నాయకులు రాజవర్ధన్‌రెడ్డి,బీరవెల్లి సురేoదర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు వెం కటేశ్వ ర్‌రావు,జిల్లా ఉపాధ్యక్షులు వెల్మూచి నాగయ్యశాస్త్రిలతోపాటు మం డలపార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.



## జెపిఎస్ రాకేష్ మృతి తీరనిలోటు

నెల్లికుదురు,మార్చి 16, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శి మృతి ఎర్రబెల్లిగూడెం గ్రామానికి తీరనిలోటని ఎర్రబెల్లిగూడెం మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్‌గౌడ్ అన్నారు.శనివారం విలేకరులతో మాట్లా డు తూ....ఎర్రబెల్లిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న రాకేష్ గ్రామానికి కేవలం అధికారిగానే కాకుండా గ్రామ పౌరునిగా గ్రామాభివృద్దికి ఎంతో సేవలు చేశారన్నారు.ఆయన మృతి తన హృదయాన్ని కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాగ బూరగడ్డ రాకేష్ 2019లో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా ఎర్రబెల్లిగూడెం గ్రామానికి నియావ కమయ్యారు,స్వస్థలం బయ్యారం మండలం గార్ల గ్రామం.శుక్రవారం చాతిలో నొప్పి వస్తుందని తొర్రూరులోని ఓ అస్పత్రిలో చూపించుకున్న



అనంతరం వరంగల్‌కు చికిత్స నిమిత్తం వెళ్ళి చికిత్స పొందుతున్న క్రమంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కాగ మృతుని బార్య,కూమారుడు ఉన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా శ్యామ్

పెద్దవంగర,మార్చి16,ప్రభాతవార్త



మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా ఉడుత శ్యామ్‌ను నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందజేశారు. శ్యామ్ గతంలో మండల ప్రధాన కార్యదర్శిగా బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అతనికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో మండలపార్టీ అధ్యక్షునిగా నియవి oచారని వారి నమ్మకవాన్ని వమ్ముచేకుండా పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన పాలకుర్తి నియోజకవర్గ నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పూసాల శ్రీమాన్, కోటి, పెద్దవంగర మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుధాకర్‌రావు కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ

పెద్దవంగర,మార్చి16,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే నెమురుగొమ్ముల సుధాకర్‌రావు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి శనివారం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి, పన్నీరు వేణు, సీతారాములు, వెంకన్న, శ్రీను, యాకన్న, సతీష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

### -జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

శనివారం కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అనుసరించాల్సిన విధులపై చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్, డీజీపీ రవిగుప్త హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలు, విధులపై దిశా నిర్దేశం చేశారు. జనగామ జిల్లానుంచి ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి పాలకుర్తి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి జనగామ ఆర్డీవో డి.కొమురయ్య, సహాయ రిటర్నింగ్ అధికారి స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్నలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనలు, నియమావళి తక్షణమే అమలులోకి వస్తుందని, ఇట్టి నియమావళిని అనుసరించి అందరు అధికారులు తమతమ విధులను నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పబ్లిక్ మీటింగ్ అనుమతులు, ఎక్స్పెండీచర్ మానిటరింగ్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, జిల్లా గ్రీవెన్స్ కమిటీ చెక్‌పోస్టుల ఏర్పాటు నిర్వహణ, సోషల్ మీడియాలలో వచ్చే తప్పుడు వార్తల నియంత్రణ, ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ప్రచార సామాగ్రి లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాల పరిశీలన, సిబ్బంది కేటాయింపులు, తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ ఒక్క పనిని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి ఎంపి అభ్యర్థిని కల్సిన నాయకుల

ఇనుగుర్తి, మార్చి 16, ప్రభాతవార్త

మహబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్‌ను జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాని అందచేసి,గెలుపు మనదే అని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బి విజేందర్,జిల్లా నాయకులు బోగా అనీల్,రచ్చ యాకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

### ధర్నా, రాస్తారోకో చేసి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఇందిరాచౌక్ వద్ద మోడీ దిష్టిబొమ్మకు శవ యాత్ర చేసి అనంతరం దహనం చేసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసులో అక్రమంగా కవితను అరెస్ట్ చేశారని విమర్శించారు. ఏడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ నినాదాలు చేశారు. కవితను అరెస్ట్ చేయమని సుప్రీంకోర్టుకు తెలిపి అక్రమంగా అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు లెక్కచేయని అధికారుల వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా మోడీ డౌన్ డౌన్..కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి ....కవితక్కను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటీసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మఠంపల్లి జడ్‌పిటిసి జగన్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు వేములూరి రంగాచారి, కోలాహలం కృష్ణంరాజు, మన్నెం శ్రీనివాసరెడ్డి, నగేష్ రాథోడ్, బెల్లంకొండ అమర్‌గౌడ్, చెవుల కవిత, కడియం వెంకటిరెడ్డి, ములకలపల్లి రాంబాబు, కొరివి వీరయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం కొరకు కమిటీల ఏర్పాటు

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం కొరకు నూతన మండల కమిటీలు వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు పందుల సంజీవ, దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొంద్రు ఎల్లయ్య అన్నారు. గూడూరులో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏర్పాటు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మాదిగలు తమ ఓటు ద్వారా తమ సత్తా ఏమిటో చూపించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రెండు పర్యాయాలు కేంద్రంలో అధికారంలో కొనసాగిన మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను, మాదిగ ఉపకులాలలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ పార్లమెంటు ఎని న్నికల్లో మాదిగలు తమ ఓటు ద్వారా బిజెపికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉండాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా నెమిలి సాంబయ్య, ఉపాధ్యక్షులుగా సప్పట్ల రాము, జనగం మహేష్, ప్రధాన కార్యదర్శిగా



హెచ్చు శ్రీనివాస్, కార్యదర్శులుగా మైదం నాగరాజు, పొలెపాక యాకయ్య, కొమ్ముల శ్రీనివాస్, కోషాధికారిగా గద్దల బాబు, ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షుడిగా బోడ రవిలను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ ఎల్లయ్యతో పాటు ఎస్సీ కాలనీ పెద్ద మనుషులు పలువురు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారికి న్యాయం చేయాలి

కేసముద్రం, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని మహమూద్‌పట్నం శివారులో 2008లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించి పట్టా కాగితాలు అందజేసారని, అందులో కొన్నింటిని రద్దు చేసి అధికారపార్టీకి చెందిన నాయకులకు కేటాయించి తమకు అన్యాయం చేసారంటూ ఆ గ్రామానికి చెందిన పలువురు శనివారం కేసముద్రం తహసిల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. దీనిపై విచారణ జరిపి తమకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర ్భంగా భాధితులు మాట్లాడుతూ గ్రామంలోని 399 సర్వే నంబర్‌లో గల స్థలంలో 100 గజాల చొప్పున ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం అందజేసిందని, అందులో కొంతమంది ఇళ్లు నిర్మించుకోగా ఆర్థిక స్థోమత లేక కొంతమంది నిర్మించుకోలేదన్నారు. కాగా ఆ ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేసి అప్పటి అధికారపార్టీ నాయకులకు, కార్యకర్తలకు తిరిగి ఆ స్థలాలను కేటాయించారని ఆరోపించారు. దీనిపై అనేకసార్లు అధికారులకు విన్నవించినా, ప్రజాభవన్‌లో



నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ విషయంలో తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్య క్రమంలో భాధితులు నూనావత్ నరేష్, సురేష్, వెంకన్న, జానీ, లింగయ్య, పాపమ్మ, బుజ్జి, సరోజ, సువాలి, పూలమ్మ, తార పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కేసముద్రం, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలో ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు 10 జిపిఎ సాధించిన వారికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ నుండి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ తెలిపారు. స్టేషన్ కేసముద్రం ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరీక్షల్లో 10 జిపిఎ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5116లు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తామని ప్రకటించారు. పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు సమ్మయ్యగౌడ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు తదితర సామాగ్రిని అందజేసారు. ఇప్పటి వరకు మండలంలో ఈ సంవత్సరం 850 మంది విద్యార్థులకు రూ.2.50 లక్షల విలువైన పరీక్షా సామాగ్రిని తమ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేసినట్లు సమ్మయ్యగౌడ్ తెలిపారు. విద్యార్థులు పోటీతత్వంతో చదువుకొని మంచి



ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతోనే ఈ ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్‌ఎం బందెల రాజు, ఫౌండేషన్ సలహాదారు సామల నర్సయ్య, ముదిగిరి సదయ్య, సాయిగౌడ్, సంపత్, చిట్ల రవి, వీరేందర్, కళాధర్, మహేష్, ఉపాధ్యాయబృందం పాల్గొనా న్నరు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

కేసముద్రం, మార్చి 16, ప్రభాతవార్త

కేసముద్రం మండలంలో పలు అభివృద్ధి పనులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ శనివారం శంకుస్థాపనలు చేసారు. మండలంలో తాళ్లపూసపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి మోడల్ స్కూల్‌ను సందర్శించి సిడిపి నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న డైనింగ్‌హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా మంచినీటి సరఫరా కొరకు నూతనంగా మోటరు ఖరీదు చేసేందుకు రూ.5 లక్షలు అక్కడికక్కడే మంజూరు చేసారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయమందిస్తానన్నారు. అమీనాపురం గ్రామంలో రూ.10 లక్షలతో



మంజూరు చేసిన అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మల్లేష్‌యాదవ్

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

బిజెపి మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన గుండెబోయిన మల్లేష్‌యాదవ్ నియామకమయ్యారు. జిల్లాలోని పలు మండలాలకు పార్టీ నూతన అధ్యక్షులను నియమించిన క్రమంలో గూడూరు మండలానికి కూడా కొత్త అధ్యక్షుడిని నియమించారు. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ తనకు మండలపార్టీ భాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానన్నారు. నూతనంగా అధ్యక్ష పదవి పొందిన మల్లేష్‌యాదవ్‌ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని మర్రిమిట్ట గ్రామం వద్ద జాతీయ రహదారిపై గూడూరు పోలీసులు శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ కోట బాబురావు, ఎస్ఐ సిహెచ్ నగేష్‌ల ఆధ్వర్యంలో పోలీసులు ఆ మార్గంలో వెళ్లే పలు వాహనాలను నిలిపి తనిఖీ చేసారు. అదే విధంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు కూడా నిర్వహించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమదాలకు దూరంగా ఉండాలని కోరారు. కాగా వాహనాల తనిఖీ, డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఎస్ఐ తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

గంగారం, మార్చి 16, ప్రభాతవార్త



గంగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను శనివారం పంపిణి చేసారు. మండలంలోని కామారం గ్రామానికి చెందిన చాట్ల సమ్మయ్యకు రూ.49 వేలు, నర్సుగూడెం గ్రామానికి చెందిన యాప సారయ్యకు రూ.60 వేలు, జంగాలపల్లి గ్రామానికి చెందిన ధనసరి రాజశేఖర్‌కు రూ.22 వేలు, గంగారం గ్రామానికి చెందిన చింత సంపత్‌కు రూ.45 వేలు, బి.చిట్టిబాబుకు రూ.22500లు మంజూరు కాగా సదరు చెక్కులను శనివారం వారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్ర, కిసాన్‌సెల్ అధ్యక్షుడు ధనసరి సారయ్య, మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ముత్యం శ్రీనివాస్ తల్లి గౌరమ్మ మూడు రోజుల క్రితం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. గౌరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శంకర్‌నాయక్ వెంట వైస్ ఎంపిపి ఆరె వీరన్న, స్థానిక ఆ పార్టీ నాయకులు నూకల సురేందర్, వాంకుడోతు కటార్‌సింగ్, భూక్య సురేష్‌నాయక్, ఎదునూరి వెంకటేశ్వర్లు, వాంకుడోతు వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

మొదటి పేజీ తరువాయి :

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల విసిగి వేసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలాజీ గార్డెన్‌లో మహబూబాబాద్ నియోజకవర్గస్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా మన్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని మిగిలింది త్వరలోనే అమలు చేస్తామన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలో రాహుల్‌గాంధీని ప్రధానిమంత్రిగా చేయాలని అందుకు పార్టీ కార్యకర్తలందరు యుద్ధ సైనికుల్లా కృషిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అర్హులందరికి అందేలా కృషిచేయాలని అధికారులకు సూచించారు. అయితే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై పథకం ప్రకారమే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని ఇది చీకటి ఒప్పందంలో భాగమే అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే అధిక మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో మతరాజకీయాలకు చోటులేదన్నారు. రాహుల్‌గాంధీ తోనే భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అందుకు ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. గత ఎన్నికల్లో ఎంత ఉత్సాహంతో పనిచేశారో దానికి రెట్టింపుగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్, రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, సునావత్ రాధ, జిల్లా జనరల్ సెక్రటరీ వల్లూరి కృష్ణారెడ్డి, ఘనపురం అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ములుగు నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుంచుతా..

మొదటి పేజీ తరువాయి :

ములుగు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలో శనివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. జగ్గన్నపేట గ్రామంలో పుట్ట మల్లన్న ఆలయ ప్రహరీ గోడ, సీసీ రోడ్ రూ. 10 లక్షల నిధులతో నిర్మాణానికి, గుంటూరు పల్లి లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. కాశిందేవిపేటలో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 10 లక్షలతో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్, 10 లక్షలతో రామాలయం, 10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. జంగాలపల్లి లో రూ. 5 లక్షలతో పెద్దమ్మ గుడి నుండి స్మశాన వాటికకు సిసి రోడ్, 5 లక్షలతో మజీదు కాంపౌండ్ వాల్, మహిళ కమ్యూనిటీ హాల్ ప్రారంభం, ఇంచర్ల గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్డు, బీరన్న గుడి కాంపౌండ్ వాల్, అంగన్‌వాడీ మరమ్మతులకు నిర్మాణానికి, ములుగు పట్టణ కేంద్రంలో 10 లక్షలతో మహిళా కమ్యూనిటీ హాల్, 8 లక్షలతో హమాలీ కమ్యూనిటీ హాల్, 5 లక్షలతో ఒడ్డెర వాడలో హనుమాన్ గుడి కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 150 కోట్ల రూపాయల నిధులతో గ్రామాలలో నీటి వనరులు పెంచడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ములుగు నియోజకవర్గంలో రూ. 15 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణంకు నిధులు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు.



# కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

మొదటి పేజీ తరువాయి :

ఎమ్మెల్యేలు నేతలు, కార్యకర్తలు, అభిమానులు రోడ్డుపైకి భారీగా చేరుకుని ధర్నాలు చేశారు. పెద్ద ఎత్తున్న జరిగిన ధర్నాలతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది.

**వరంగల్ చౌరస్తాలో..**

వరంగల్ చౌరస్తాలో జరిగిన నిరసనలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. అలాగే హనుమకొండ ఈ ధర్నాలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. వరకాల జరిగిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నాలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్, జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ సుధీర్‌కుమార్, రైతు రుణ విమోచన కమిషనర్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ డైరెక్టర్ సుందర్‌రాజ్, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కోసమే బీజేపీ నేతలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వరంగల్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో డిప్యూటి మేయర్ రిజ్వానా శమీమ్, కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

మహబూబాబాద్,మార్చి16,(ప్రభాతవార్త



లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు తీసుకోవాల్సిన ఎన్నికల విధుల చర్యలపై చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్, డిజిపి రవిగుప్తాలు శనివారం అన్నిజిల్లాల కలెక్టర్, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పబ్లిక్ మీటింగ్ అనుమతులు, ఎక్స్‌పెండెచర్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల పరిశీలన సిబ్బంది కేటాయింపులు తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి ఒక్క పనిని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పి చెన్నయ్య, ఆర్డీవో అలివేలు, నర్సింహారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బోదరవాగు వంతెన పనులకు మంత్రి సీతక్క శంఖుస్థాపన

వెంకటాపూర్, మార్చి 16, (ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట చెరువు మత్తడి లో లెవల్ వంతెనపై హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ. 1 కోటి 15 లక్షలు కేటాయించి టెండర్లు సైతం పూర్తికాగా పనులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. సీతక్క శనివారం ప్రారంభించారు. అలాగే లక్ష్మీదేవిపేట గ్రామంలోని ఎల్లమ్మ గుడి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, కొండ తిరుపతి, పున్నం తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించండి

### సిబ్బందితో ఏసీపి నందిరాం నాయక్

పోచమ్మ మైదాన్, మార్చి 16, (ప్రభాతవార్త



పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో స్టేషన్ సిబ్బంది మర్యాదగా, పార దర్శకంగా వ్యవహరించాలని వరంగల్ ఏసీపి నందిరాం నాయక్ అన్నారు. ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్‌కు ఆయన శనివారం వెళ్లి సిబ్బందితో మాట్లాడారు. పోలీసులపై నమ్మకాన్ని పెంచాలని, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఫ్రెండ్లీ పోలిసింగ్ నేరస్తులకు కాదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున అందరూ కష్టపడి పని చేయాలని సిబ్బంది విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు, దొంగతనాలు జరగకుండా చూడాలని ఈ విషయంలో సమాచారాన్ని సేకరించాలని సిబ్బందికి సూచించారు. ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్ కూడా సిబ్బందితో మాట్లాడారు.

## మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షులు

నర్సంపేట,మార్చి 16, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం మహబూబాబాద్ బీజేపీ ఎంపీ మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రొ.అజ్మీర సీతారాం నాయక్‌కి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఘన స్వాగతం పలికారు.భారతీయ జనతా పార్టీలో చేరి మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లా నర్సంపేట(మహబూబాబాద్ పార్లమెంట్)కి విచ్చేసిన సందర్భంగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, చేరికల కమిటీ ఇన్చార్జి గోగుల రానా ప్రతాప్ రెడ్డి, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు కౌన్సలర్ శీలం రాంబాబు, కౌన్సలర్లు,జుర్రు రాజు, మినుముల రాజు, వీరన్న, గోల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త



గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని నర్సంపేట ఇన్చార్జి డిఎల్పిఓ వేదవతి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామాల వారీగా అభివృద్ధి పనులు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఇంటి పన్నుల వసూళ్లు పూర్తి కావాలన్నారు.దీనిపై కార్యదర్శులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు.రోజువారి ప్రగతి నివేదిక అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే గ్రామాల్లో చేపట్టే వివిధ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ముఖ్యంగా వేసవి తీవ్రత పెరుగుతున్నందున తాగునీటి సరఫరా నిరంతరం జరగాలన్నారు.కాగా అంతకుముందు డిఎల్ఓ మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు.తొలిసారిగా మండలానకి రావడంతో సమావేశం అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఆమెకు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కవిత అరెస్ట్ బీజేపీ బారాస కలిసి ఆడుతున్న డ్రామా

**-నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



కవిత అరెస్ట్ బీజేపీ బారాస కలిసి ఆడుతున్న డ్రామా అని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.శనివారం నెక్కొండ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అరెస్ట్ కేవలం లోక్‌సభ ఎన్నికల కోసం ఒక స్టంట్ అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకి పెరుగుతున్న ఆదరణ చూసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగే విధంగా బిజెపి బారాసా పార్టీలు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని అన్నారు.బిజెపి బారాసా పార్టీలు చేసే చీకటి రాజకీయలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.గత ఎన్నికల్లోనే బిజెపి బారాస పార్టీలు రెండు వేరు వేరు కాదని రెండు ఒకటేనని ప్రజలు తెలిసిపోయిందన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి బారాస పార్టీలకు ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెప్తారన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కిషోర బాలికలకు అవగాహన సదస్సు

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కసూర్తిబా మహిళా మండలి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ ఝాన్సీ హాజరై మాట్లాడుతూ ఆధునిక సమాజంలో కిషోర బాలికలు చైతన్యవంతులుగా తయారు కావాలని రేపటి తరానికి వారే మార్గదర్శకులు కావాలని,మన అవసరాల కోసం ఉపయోగించుకునే ఫోన్లు నాలెడ్జ్ పెంచే విధంగా ఉండాలని,ప్రతి కిషర బాలిక వ్యక్తిగత శుభ్రతతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సూచించారు.చిరుధాన్యాల వాడకం వల్ల ఉపయోగాల గురించి వివరించారు.ఈనాటి కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, మహిళా సమన్వయ సమితి అధ్యక్షురాలు చిలువేరు రజనీ భారతి, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు నల్ల భారతి, గుడిపూడి అరుణ, అర్షనపల్లి వినోద ప్రసంగించారు.అనంతరం ఆరోగ్యకరమైన సమాజం కోసం మహిళలందరూ చైతన్యవంతులు కావాలని కోరుతూ పోషణ ప్రతిజ్ఞ చేశారు.చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనా సందర్భంగా చిలువేరు రజినీ భారతిని కస్తూరిబా మహిళా మండలి కార్యవర్గ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి ఉపాధ్యక్షురాలు గన్నోజు జయప్రద, కొయ్యడి సరళ, సహాయ కార్యదర్శులు ఉగ్గిడి శ్యామల, నల్ల తేజమ్మ, బత్తిని శిరీష, కార్యవర్గ సభ్యులు గన్నోజు కవిత, చింతల కళావతి, సమన్వయ సమితి అంగన్వాడీ యూనియన్ నర్సంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు గొర్రె రాధ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో శనివారం ఉపాధిహామి పథకం గ్రామ సభ జరిగింది. అనంతరం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఉపాధిహామి పనుల వివరాలను రికార్డులను పరిశీలించారు. వన నర్సరీలను చూసి వివరాలు తెలుసుకున్నారు. ఎన్ని రకాల మొక్కలను పెంచుతున్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు అన్ని రకాల మొక్కలను ఇచ్చే విధంగా పెంచాలన్నారు. వన సేవకులు మొక్కలను చావకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బేంచీల అందజేత

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు దాత బేంచీలను ఉచితంగా అందించారు. బెస్ట్ రన్నర్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యుడు శ్రీనివాస్ విద్యార్థుల సౌకర్యార్థం బేంచీలను అందించారు కాగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం బేంచీలను అందించిన దాతకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల హెచ్ఎం పాపమ్మ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్స్ అందజేసి వారికి సలహాలు సూచనలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి, చాపలబండ గ్రామంలో శనివారం సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరి అయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామాల్లో ప్రజలు మట్టి రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని సీసీ రోడ్ల పనులను ప్రారంభిస్తున్నామన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మండల మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాదాసి సాంబయ్య, అనుముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కూస సమత రాజు, బుడుగొండ సతీష్, మట్ట రాజు, వెంకటేశ్వర్లు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త

పదో తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు పూర్తియినట్లు చీఫ్ సూపరిడెంట్ ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం హైస్కూల్ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పదో తరగతి వార్షిక పరీక్షలు 18 నుండి 30 వరకు పూర్తవుతాయన్నారు. ఉదయం 9.30గంటల నుండి 12గంటల వరకు పూర్తవుతాయన్నారు. మండల కేంద్ర హైస్కూల్‌లో పరీక్షలు రాసే వారు 150మంది విద్యార్థులు డీఈవో సంపత్‌కుమార్ పదిమంది ఇన్విజిలేటర్లు, మల్లంపల్లి సెంటర్‌లో 120మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. చీఫ్‌సూపరిండెంట్ భద్రమ్మ, డీఈవో సుధాకర్‌రావు, పది మంది ఇన్విజిలేటర్లు ఉంటారన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షా సెంటర్‌లకు ఒక గంట ముందు రావాలన్నారు. రెండు సెంటర్‌లలో 270 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు.

## ప్రజాసంక్షేమంలో 100రోజులు పూర్తితో కాంగ్రేస్‌పార్టి సంబురాలు

గార్ల, మార్చి16 ప్రభాతవార్త:

కాంగ్రేస్‌పార్టిని నమ్మి గెలిపించిన తెలంగాణ రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేస్తు ప్రజాసంక్షేమ భాటలో 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రేస్‌ప్రభుత్వం ఏర్పడి ప్రజాసంక్షేమంలో 100రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శనివారం మండలపార్టి కార్యాలయంలో జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిపి బట్టు నాగరాజు, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తి జాతీయఅవార్డు గ్రహిత శంషాద్‌బేగం,లు కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మడిమతిప్పకుండా ప్రతిష్టాత్మకంగా సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రేస్‌పార్టికే దక్కుతుందన్నారు. ఐదుగ్యారంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తు రాష్ట్రం మరింత అభివృద్ధిబాటలో నడిపేందుకు అడుగులు వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బయ్యా సురేష్, బొడ్డు నరసింహరావు, మైనార్టి సెల్ నాయకులు మహ్మద్ మొహిన్, మీరాపటాన్, షేక్ సత్తార్, నగేష్, సత్యం, తదితరులున్నారు.



## స్మశానవాటిక వద్ద పునరుద్ధించిన నీటివసతి

గార్ల, మార్చి16 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పాఖాలయేటి వద్ద గల స్మశానవాటి వద్ద నీటివసతికి మరమ్మతులు చేపట్టి నీటిని పునరుద్ధించారు. స్మశానవాటిక వద్ద నీటి వసతి సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్న విషయాన్ని తెలుసుకొని గార్ల1 ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి గ్రామపంచాయితీ సిబ్బందితో శనివారం మరమ్మతులు చేపట్టి నీటి వసతిని పునరుద్దించారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి నీటివసతిని కల్పించినందుకు మండల కేంద్ర ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లావైద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ రాజ్‌కుమార్

గార్ల, మార్చి16 (ప్రభాతవార్త):



మహబూబాబాద్‌జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.కళావతిబాయిని వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ అంబరిషా, వైద్యులతో కలిసి ఆమేకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నెహ్రూనాయక్, చీఫ్ ఇంజనీరు శంకర్, డాక్టర్ నవీన్, యూనిట్ అధికారి శ్రీనివాస్, సిహెచ్‌ఓ సక్కుబాయి, కామేశ్వరి, సూపర్‌వైజర్ డి.రాధాకృష్ణ, తదితరులున్నారు.

## దోపిడీకి పాల్పడిన కల్వకుంట్ల కవితను కఠినంగా శిక్షించాలి

### -ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 (ప్రభాతవార్త :

దోపిడికి పాల్పడిన కల్వకుంట్ల కుటుంబాన్ని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. కేయూ ప్రాంగణంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్‌తో వచ్చిన అధికారాన్ని అడ్డంపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్ర బృందం రాష్ట్రంలోని అన్నిరకాల వనరులను, ఖనిజాలను రాష్ట్ర బడ్జెట్‌ను లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఇటీవల బయటపడ్డ అనేక ఉదంతాలు తెలియచేస్తున్నాయని ఆరోపించారు. ప్రతీ రంగంలో ప్రతీ వ్యవస్థలో దోపిడీ జరిగిందని, ఇటీవలి శ్వేతపత్రాలు విచారణవేదికలు వార్తా కథనాలు బయటపెట్టాయన్నారు. కవిత ఢిల్లీ లిక్కర్ మాఫీలో కుంభకోణాల్లో కీలకపాత్ర పోషించి అడ్డంగా దొరికి చట్టపరంగా అరెస్టు కావడం ప్రజలు సాధారణ విషయంగా పరిగణించాలన్నారు. రాక్షస పాలన కొనసాగించిన బారాస పార్టీ నాయకులకు కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేక ఇంకా రోడ్లపై పడి రాస్తారోకో చేయడంపట్ల ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు, ఉద్యోగులు,నిరుద్యోగులు కవిత అరెస్టు గురించి రాస్తారోకోలను అరాచకాలను ప్రజలు ఖండించాలని తెలిపారు.



## అమ్మి మాటిక్ పొరకింద మూడు శిశువులు

### -అరుదైన చికిత్సతో ముగ్గురి ప్రాణాలు క్షేమం

### - ఫిటల్ మెడిసిన్ సెంటర్ వైద్యురాలు డా.శిరీష

వరంగల్ కలెక్టరేట్, మార్చి 16 (ప్రభాతవార్త :



ఓ తల్లి గర్భంలో ఒకే పొరకింద మూడు శిశువులని అరుదైన చికిత్సనతో గర్భంలోని పిల్లలతోపాటు తల్లినికాపాడి డాక్టర్ శిరీష వైద్యవృత్తికి నిదర్శనంగా నిలిచారు. మూడు శిశువులు ఒకే అమ్మిమాటిక్ పొరచే కప్పబడి ఉండగా అత్యంత అధునాతన పద్దతిలో చికిత్స తో ఒక శిశువును తొలగించినట్లు హన్మకొండలోని ఫిటల్ మెడిసిన సెంటర్ వైద్యురాలు డాక్టర్ శిరీష తెలిపారు. నగరంలో ఇప్పటివరకు ఇలాంటి వింతగా ఏ స్త్రీ గర్భం దాల్చలేదని అన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ వరంగల్‌లో మొట్టమొదటిసారిగా ఈ విధానంలో చికిత్స అందించామని వివరించారు. వరంగల్ శివనగర్ ప్రాంతానికిచెందిన గుగులోతు సంతోష (29) 15వారాల గర్భవతి అని చికిత్సనిమిత్తం తమవద్దకు రాగా ఈమె గర్భంలో ఒకే పొరకింద మూడు శిశువులు ఉన్నట్లు గుర్తించామని, పొటాషియం క్లోరైడ్ ఇంజక్షన్‌తో ఒక శిశువును తొలగించే అవకాశం ఉన్నప్పటికీ ఒకే పొర కింద ఉండడం వల్ల తొలగించడం సాధ్యం కాలేదన్నారు. కొన్ని ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల ముగ్గురు శిశువులు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈకేసు ఆపరేషన్‌కు కావాల్సిన పరికాలు ముంబై నుంచి ఓ ప్రత్యేకమైన లేజర్ మిషన్ తెప్పించి అత్యంత న్యాయమైన అల్ట్రాసౌండ్ మిషన్ సహాయంతో లేజర్ ఫైబర్ ను పంపించి ఒక శిశువును తగ్గించామన్నారు. అత్యంత కిష్టమైన అరుదైన శస్త్ర చికిత్సను హన్మకొండలో నిర్వహించామని, హైదరాబాద్ నగరంలోని ఇలాంటి కేసులు ఒకటి రెండు జరిగాయన్నారు. హైదరాబాద్‌నగరంలో 75వేల నుంచి 90వేల ఖర్చు అవ్వగా హన్మకొండలో మాత్రం 35వేలతో చికిత్స అందించామని తెలిపారు. ప్రస్తుతం తల్లితోపాటు ఇద్దరు శిశువులు క్షేమంగా ఉన్నాయని పీటల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ శిరీష తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వరంగల్ కార్పోరేషన్, మార్చి 16 (ప్రభాతవార్త :



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ హాల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే పాల్గొన్నారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడలలో గెలుపొందిన మహిళా కార్పోరేటర్లు, బల్దియా మహిళా ఉద్యోగులకు బహుమతులను నగర మేయర్ అందచేశారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన ఓఎస్‌జేఏసీ యూనియన్

వరంగల్ కార్పోరేషన్, మార్చి 16 (ప్రభాతవార్త :



మహానగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడేను మర్యాదపూర్వకంగా ఓఎస్‌జేఏసీ, సీఐటీయు, ఐఎన్‌టీయుసీ నాయకులు శనివారం కలిసారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జేఏసీ అధ్యక్షులు పుల్ల రమేష్, ఐఎన్‌టీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం రవియాదవ్, సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్ను ప్రకాష్, సుధాకర్, లక్ష్మణ్, దాస్, సత్యం, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అప్రమత్తంగా ఉండాలి

### -టేకుమట్ల ఎస్సై ప్రసాద్...

టేకుమట్ల, మార్చి 16, (ప్రభాతవార్త



ఇటీవల కాలంలో ఆగంతకులు అనేక చోట్ల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చిన మెసేజ్లను, ఒపెన్ చేయకుడదని అట్లాంటి మెసేజ్ల ద్వారా వచ్చిన మేసేజ్ల ద్వారా వచ్చే ఓటీపిలను ప్రజలెవరు తిరిగి చెప్పకూడదని ఓటిపిలు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని టేకుమట్ల ఎస్సై ప్రసాద్ మంగళవారం అన్నారు. ఈ సందర్బంగా టేకుమట్ల మండల కేంద్రంలో సైబర్ నేరాలు, డయల్ 100, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపట్ల ప్రజలకు టేకుమట్ల ఎస్సై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే వందకు డయల్ చేసి తమ సమస్యను తెలుపుకోవాలని, వాహనదారులందరూ తమ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమదాలు బారిన పడకుండా అప్రమత్తంగా వాహనం నడపాలని, ఎస్సై ప్రజలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా ప్రజలు ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ప్రకటనలో పేర్కోన్నారు. ఎవరూ కూడా అనుమతి లేకుండా ర్యాలీలు, ఇతర సమావేశాలు నిర్వహించవద్దని ఎస్పీ సూ,ఇంచారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రూ.50వేలకు మించి తీసుకువెళ్తే అందుకు సంబంధించిన వివరాలను చూపించాల్సి ఉంటుందని వెల్లడించారు. ప్రజాస్వామ్యబద్దంగా స్వేచ్చగా ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అలాగే సోషల్ మీడియాపై పోలీసు శాఖ నిఘా ఉంటుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు.

## షూరిటీ లేకుండా రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

### -తెలంగాణలో రైతులకు రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి

### -గోడ పోస్టర్ విడుదలలో రైతు జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంట సాగు ఖర్చులకు మూడు రేట్లు ఎక్కువగా ఉండే విధంగా కనీసం మద్దతు ధర నిర్వహించాలని, ఎంఎస్‌పికి చట్టబద్రత ప్రకటించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, తప్పించుకోలేని అత్యవసర ఖర్చులు పరిస్థితులు వచ్చినప్పుడు కౌలు రైతులకు పంట రుణాలకు అదనంగా షూరిటీ లేకుండా రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి, నడికూడి మండల అధ్యక్షులు వంకె రాజు, రైతు నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, ఎర్రబెల్లి సంపత్‌రావు, బచ్చు వెంకట్‌రావు, ఎండి.మదర్, ఇరువాల సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

## -అంంబేద్కర్ విగ్రహం దగ్గర బైఠాయించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ బీజేపీ పార్టీలు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీని అణిచివేసే ప్రక్రియ ప్రారంభించారని, కేసే సుప్రీం కోర్టులో ఉండగా ఇలాంటి దాడులు చేయడం కరక్ట్ కాదని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఈడి, ఐటి, సిబిఐలతో దాడులు చేయించడం ద్వారా తన దారికి తెచ్చుకోవడం కోసం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కండువా కప్పుకోగానే కేసులను పక్కన పెట్టడం బీజేపీ నైజం అన్నారు. కవితపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్లూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కమిటీలు వేసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులులను కమిటీలు వేస్తున్న తరుణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రామాలలో కమిటీలు వేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొందరపాటు నిర్ణయం సరికాదని, కాంగ్రెస్ పార్టీకి స్పష్టత లేదని, కొందరు దుశ్చాసన ప్రకటనలు చేసి పార్టీకి చెడు పేరు తేకూడదని, దొందరపడడం కరెక్ట్ కాదని, సమయం పాటించుకొని ఎలక్షన్ కోడ్‌ను అనుసరిస్తూ పార్టీలకు కట్టుబడి ఉండి కమిటీలు వేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. కొన్ని గ్రామాలలో కమిటీలు వేస్తున్న విషయం దృష్టికి వచ్చిందని సరికాదని చెల్ల నేరదని, ఈ సందర్భంగా అన్నారు. పై అధికారుల ఆదేశాలు అనుసరిస్తూ నడుచుకోవాలని, లేకుంటే పరిణామాలు తప్పవని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు అన్నారు.

# మండలంలో ॥ గ్రామాలకు రూ.47 లక్షలు ఎస్డిఎఫ్ నిధులకు శంకుస్థాపన

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 11 గ్రామాలకు సంబంధించిన 12 పనులకు శంకుస్థాపన చేసి నిధులు ఎస్‌డిఎఫ్ 2023-24 అంచన విలువ 47 లక్షలకు 11 గ్రామలకు ఆయా గ్రామాలలో శనివారం శంకుస్థాపన చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అట్టి గ్రామాల వివరాలు ఈ సందర్భంగా ఉన్నాయి. అగ్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూఎఫ్ ఆఫ్ గోపాల్పూర్ గ్రామంలో అంచన విలువ రూ.3.50లక్షలు, పిడబ్ల్యూఎస్ చింతలపల్లి గ్రామం 2 లక్షలు, పిడబ్ల్యూఎస్ స్కీం గ్రామం రెండు లక్షలు, పీడబ్ల్యూఎస్ స్కీం జగన్నాథ్ పూర్ 2 లక్షలు, వల్బపూర్ గ్రామంలో రెండు లక్షల యాభై వేలు, దండేపల్లి గ్రామం మూడు లక్షల యాభై వలేఉ, కోతుల నడుమ రెండు లక్షలు, సూరాం నాలుగు లక్షలు, దామెర ఐదు లక్షల 50 వేలు, తిమ్మాపూర్ 2 లక్షలు యాభై వేలు గ్రామాలోల మంత్రి ప్రభాకర్ తెలియజేసినప్పటికీ గ్రామాలలో ఇంప్రూవ్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ జగన్నాథ్ పూర్‌లో రూ.12లక్షలను కేటాయిస్తూ శనివారం ఆయా గ్రామాలలోని అధికారులు ముందస్తు కొబ్బరి కాయలు కొట్టి ఎలక్షన్ కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు.

# కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో కవిత అరెస్టుపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నాకు ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి వంగ రవి పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కుట్రలో బీఆర్ఎస్ అగ్ర నాయకులు ఎమ్మెల్సీ కవితను అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘ సంపత్, ముల్కనూర్ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, సీనియర్ నాయకులు గూడెల్లి రాజు రెడ్డి, లాజరస్ కుమారస్వామి, యాట పోలు శ్రీనివాస్, ఎల్తూరి ప్రభాకర్, కండే సుధాకర్, సాతూరు ఆంజనేయులు, జక్కుల రాజు, సుకుమార్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు గుడి కందుల రాజు, గుడిగందుల పూర్ణచందర్, ఎల్తూరి ప్రేమరాజ్, చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ మాలతి తెలిపారు. శనివారం పశు వైద్యరాలు మాలతి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. రైతులకు మరింత చేరువై పశువైద్య సేవలు అందించుటకు మామూలు పశు వైద్య కళాశాల సహకారంతో ఏడు రోజులు ఈనెల 18 నుండి 24 వరకు ఐదు మండలాలైన ఎల్కతుర్తి, కమలాపూర్, అయినవోలు, హసన్‌పర్తి, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని భీమదేవరపల్లి మండలంలోని ఈనెల 18న గట్ల నర్సింగాపూర్, ముత్తారం గ్రామాలలో నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో నిష్ణాతులైన డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైద్య కళాశాల అధ్యాపక బృందం, పశువైద్యాధికారులు జూనియర్ డాక్టర్లు పాల్గొంటున్నారని తెలిపారు.

# మాదిగ ఓట్ల కోసమే బీజేపీ వర్గీకరణ అంశం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

దేశంలోని మాదిగ ఓట్ల కోసమే వర్గీకరణ అంశం బీజేపీ లేవనెత్తిందని తెలంగాణ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మండిపడ్డారు. శనివారం అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం అంతర్యం ఏమిటో చెప్పవలసి ఉందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి, మాదిగ జాతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రాబోయే ఎలక్షన్‌లో మాదిగలు బీజేపీకి ఓట్లుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, మండల కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి, గంగారపు రవి, మాడుగుల యాదగిరి, బ్రిడ్జికి సారయ్య, బెజ్జంకి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల మధ్య నుంచి ॥కేవీ లైన్ వేసేందుకు మరోసారి యత్నం

## -అడ్డుకున్న కుందయ్యపల్లి గ్రామస్థులు

గణపురం, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో జనావాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన విద్యుత్ 11కేవీ లైన్ వేసేందుకు అధికారులు మరోసారి యత్నించగా గ్రామస్థులు శనివారం అడ్డుకున్నారు. తాము గతంలో గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారు. అయినప్పటికీ రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఎన్నోఏండ్లుగా ఉన్న 11కేవీ లైన్‌ను తొలగించి తమ కాలనీలో జనావాసాల మధ్య నుంచి వేయాలని వెంచర్ యజమాని, విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఆప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం అతడి భూమిలో నుంచి 11కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించి తమ ఇండ్ల మధ్యలోకి మార్చడం సరికాదన్నారు. అందుకే గుంతలు తవ్వేందుకు వచ్చిన ట్రాక్టర్‌ను అడ్డుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# వంద రోజుల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు

## -మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

పరకాల, మార్చి 16, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను 100 రోజుల్లోపు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలందరికీ ఆసుపత్రుల్లో పది లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల సుమారు 25కోట్ల మంది 100 రోజుల్లో మహిళలు ప్రయాణించారని ఆయన అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఫ్రీ విద్యుత్ అందిస్తున్నారని, మహిళలకు 500 రూపాయలు సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్ధానాలను ప్రతి ఒక్కటి అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్థానాలు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నడూ లేని విధంగా వంద రోజుల్లో వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, గత ప్రభుత్వం చేయని విధంగా ఉపాధ్యాయుల నియామకం కోసం డీఎస్సీ ప్రకటించారని ఆయన అన్నారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు నిలుస్తున్నారని తెలిపారు.



# విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

పరకాల, మార్చి 16, ప్రభాతవార్త

పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిలకు శనివారం కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థినీలు చాలా కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాభోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, కంటాత్మకూరు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల వినయ్, పాలకుర్తి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.